RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 95 ISSUE NO : 95 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం, సెప్టెంబర్,30, 2025 Tuesday, September,30, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ

## శుభాకాంక్షలు

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.

- అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహణ
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- మూడు విడతల్లో సర్పంచ్ స్థానాలకు పోలింగ్
- రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



తెలంగాణలో మోగిన స్థానిక ఎన్నికల

## నగారా

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణలో పల్లె పోరుకు రంగం సిద్ధమైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూ స్తున్న స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయను న్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని స్పష్టం చేశారు.



మెలోని ఆత్మకథకు

## మోదీ ముందుమాట

- త్వరలో మార్కెట్లోకి మెలోని ఆత్మకథ ఇండియన్ వెర్షన్
- హర్ మన్ కీ బాత్ అంటూ మోదీ వ్యాఖ్య
- తనకు ఇది గొప్ప గౌరవమన్న భారత ప్రధాని

ఢిల్లీ,: ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆత్మకథ 'అయాం మెలోని.. మై రూట్స్, మై ప్రిన్సిపల్స్' 2021లో తొలిసారి మార్కెట్లోకి విడుదలై అప్పట్లో బెస్ట్ సెల్లర్ గా నిలిచింది. ఈ పుస్తకాన్ని మెలోని ఇటీవల అమెరికాలోనూ రిలీజ్ చేశారు. తాజాగా తన ఆత్మకథ పుస్తకాన్ని ఇండియన్ వెర్షన్ రూపొందించి భారత్ లో విడుదల చేయడానికి ఆమె ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు.



స్థానికంలో కాషాయ జెండా

## ఎగురవేస్తాం

### రాంచందర్‌రావు

హైదరాబాద్, : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళుతుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.



రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం

## బాకీకార్డు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** కాంగ్రెస్ మోసాల ను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలం గాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకు ంటున్నాయని అన్నారు. సోమవా రం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియ ర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీ ఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.



## ఛత్తీస్‌గఢ్‌లో భీకర కాల్పులు.. ముగ్గురు నక్సలైట్లు మృతి

దేశంలో నక్సలైట్ల ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు ముందుకు సాగుతున్నాయి. ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో నక్సలైట్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆపరేషన్‌లో భద్రతా దళాలు భారీ విజయం సాధించాయి. చింద్‌ఖరక్ అడవిలో భద్రతా దళాలు ముగ్గురు నక్సలైట్లను హతమార్చాయి. మృతి చెందిన ముగ్గురు నక్సలైట్లపై రూ. 1.4 మిలియన్ల రివార్డ్ ఉంది. కాంకేర్-గారియాబంద్ దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈక్రమంలో భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య సుదీర్ఘమైన కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ తర్వాత భద్రతా దళాలు ఒక మహిళతో సహా ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలను గుర్తిం చారు.సంఘటనా స్థలం నుంచి పోలీసులు ఒక రైఫిల్, 303 రైఫిల్, 12 హ్యాండ్ గన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో భద్రతా దళాలు నక్సలైట్లకు చెందిన అనేక ఇతర వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నాయి.కాల్పుల్లో మరణించిన నక్సలైట్లను అధికారులు గుర్తించారు. ముగ్గురిలో నక్సలైట్ సర్వాన్ మడ్కం, రాజేష్ అలియాస్ రాకేష్ హేమ్లా, బసంతి కుంజమ్ అని పేర్కొన్నారు. వారిపై వరుసగా రూ. 8లక్షలు, రూ. 5 లక్షలు, రూ1 లక్ష రివార్డ్‌లు ఉన్నట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మృతి చెందిన సర్వాన్ కోఆర్డినేషన్ ఏరియా కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. రాజేష్ నగరి ఏరియా కమిటీ గోబ్రా కమాండర్ అని, బసంతి మెయిన్‌పూర్-నువాపాడ ప్రొటెక్షన్ టీమ్‌లో సభ్యురాలుగా ఉన్నట్లు పేర్కొన్నారు.



సద్దుల బతుకమ్మ

## వేడుకలు

### పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధ వారం జరుపుకోవాలని నిర్ణయించా రు.

ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు.

గతంలో సద్దుల బతుకమ్మవేడుకలుకుపల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి.

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్‌లో గులాబీ ముళ్ళు గట్టిగానే గుచ్చుకుంటున్నాయా? అభ్యర్థి ప్రకటన తర్వాత అలకలు పెరిగిపోయాయా? వాటివల్ల విజయావకాశాలు ప్రభావితం అయ్యే ప్రమాదం ఉందా? అందుకు అధిష్టానం దగ్గర విరుగుడు ఉందా? లేక వాళ్ళవల్ల ఏమవుతుందని లైట్ తీసుకుంటారా? అలిగిన నేతలు ఎవరు? పార్టీ బై పోల్ వ్యూహం ఏంటి? ఉప ఎన్నిక? జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అసంతృప్తులకు ఆజ్యం పోస్తోందట. సిట్టింగ్ సీటును తిరిగి నిలబెట్టుకోవాలన్న టార్గెట్‌తో.. ఇప్పటికే డివిజన్ల వారీగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఇన్చార్జ్‌లుగా పెట్టింది పార్టీ. అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించేసింది. సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందన్న అంచనాతో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీతకే టికెట్ కన్ఫామ్ చేసింది. అయితే? అసలు ట్విస్ట్ ఇక్కడే మొదలైంది. మాగంటి కుటుంబాన్ని సపోర్ట్ చేయాలని ఓవైపు కేటీఆర్ చెబుతున్నామరోవైపు కొంతమంది నేతలు అలకపాన్పు ఎక్కేశారట. ఈ ఉప ఎనికల్లో ఎలాగైనా పోటీ చేయాలి అనుకుని టిక్కెట్ ఆశించిన వాళ్ళు.. ఇక టిక్కెట్ రాదని తెలిశాక?డివిజన్ మీటింగ్స్‌లో కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు. ప్రధానంగా గతంలో ఇదే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పనిచేసిన విష్ణు వర్ధన్ రెడ్డి టికెట్ ఆశించారు. ఇక టికెట్ రాదని అర్ధమయ్యాక విష్ణు ముఖం చాటేసినట్టు తెలుస్తోంది.



గులాబీలో జూబ్లీహిల్స్

## అలకలు

# సమాజంలో శాంతి స్థాపనకు మీడియా పాత్ర కీలకం






## - శాంతి భారతీయుల సహజ ధర్మం.. - రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే

## - బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నేషనల్ మీడియా కాన్ఫరెన్స్

**అబూరోడ్, రాజస్థాన్, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :సమాజంలో శాంతి స్థాపనకు, ఐక్యత, విశ్వాసాన్ని పెంపొందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో సోమవారం మౌంట్ అబులోని అబు రోడ్‌లో జరిగిన నేషనల్ మీడియా కాన్ఫరెన్స్-25కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాన్ఫరెన్స్‌ను ప్రారంభించి ప్రసంగించారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ కాన్ఫరెన్స్‌లో దేశ నలుమూలల నుంచి వచ్చిన 500 మందికి పైగా జర్నలిస్టులు, పత్రికల సంపాదకులు, ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, డిజిటల్ మీడియా వారు పాల్గొన్నారు.

హరిభావు బాగడే మాట్లాడుతూ..మీడియా ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమని చెప్పారు. ప్రజాస్వామ్యం భారతీయుల రక్తంలో ఉందని వెల్లడించారు. కులంపైన కాకుండా జాతీయ దృక్పథం, ఆలోచనల ప్రాతిపదికపైన ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు.

. ఈ విషయమై మీడియా దృష్టి సారించాలన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణపై స్పృహ, అవగాహన కల్పించడంలో బ్రహ్మకుమారీస్ కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అంకితభావం, క్రమశిక్షణతో భారతీయ సంస్కృతి పరిరక్షణకు, గ్రామాలు, సమాజ అభివృద్ధికి బ్రహ్మకుమారీస్ పని చేస్తున్నారని వెల్లడించారు.

శాంతి భారతీయుల సహజధర్మమని స్పష్టం చేశారు. బ్రహ్మకుమారీస్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ బీకే మోహిని మాట్లాడుతూ..శాంతి మన సహజ ధర్మమని చెప్పారు. జ్ఞానవ్యాప్తిలో, సమాజం సామరస్యం, ఆనందరం వెల్లివిరిసేలా చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని వెల్లడించారు. భోపాల్ మఖన్‌లాల్ చతుర్వేది నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జర్నలిజం హెడ్ ప్రొఫెసర్ సంజయ్ ద్వివేది మాట్లాడుతూ మీడియాను దేశ కండ్లుగా అభివర్ణించారు. జర్నలిస్టులుగా ప్రతిరోజూ మీరు భారతీయ చరిత్రను రాస్తున్నారన్నారు. బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ చైర్ పర్సన్ బీకే కరుణాబాయి మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్ పబ్లిసిటీ కోసం నిర్వహించింది కాదని, ప్రతి ఒక్కరిలో సంతోషం, శాంతి పెంపొందేలా, ఆ అనుభూతి కలిగేందుకు ఉద్దేశించి నిర్వహించినదని వెల్లడించారు. 'శాంతి, ఐక్యత, నమ్మకం' మానవ సమాజంలో పెంపొందేలా చేయడమే కాన్ఫరెన్స్ థీమ్ అని మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బీకే సరళ చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌కు బ్రహ్మకుమారీస్ జైపూర్ జోనల్ కోఆర్డినేటర్ చంద్రకళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నుండి హాజరైన కుడుతాడి బాపురావు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తమ ప్లాట్ ఫామ్ వేదికగా రాస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఫేక్ న్యూస్, నెగెటివిటీ ట్రోలింగ్‌కు తావు లేకుండా కంటెంట్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, రవీందర్ పాల్గొన్నారు.


## మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో దుర్గామాత పూజ



ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో సోమవారం దుర్గామాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈ రూప, ఏఈ స్రవంతి, రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విక్టరీ జోష్, అశోక్ నగర్ పోచమ్మ టెంపుల్ అధ్యక్షులు సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(మల్లాపూర్, తెలంగాణ దిశ)

## వెంకటేశ్వర స్వామి దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి వెంకట్ రెడ్డి మృతి



కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి మండిపల్లి వెంకట్ రెడ్డి(64) అనారోగ్య కారణాలతో సోమవారం ఈసీఐఎల్ లోని జీనియ హాస్పిటల్ లో మృతి చెందారు. వెంకట్ రెడ్డి పార్థివదేహం జీనియా హాస్పిటల్ లో ఉదయం పది గంటల వరకు ఉంచారు. అనంతరం ఆయన స్వగ్రామం కడప జిల్లా రాయచోటి చిన్న మండ్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ఆలయ మాజీ ధర్మకర్తలు వెంకటరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

(కుషాయిగూడ, తెలంగాణ దిశ)

# ప్రకృతి రక్షణే.... ప్రజల రక్షణ : విమలక్క

## - మల్లాపూర్ గోకుల్ నగర్ కాలనీలో బహుజన బతుకమ్మ వేడుకలు





**కాప్రా, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :బహుజన బతుకమ్మ కేవలం ఉత్సవం మాత్రమే కాదు ఉద్యమం" అంటూ బహుజన బతుకమ్మ అని విమలక్క అన్నారు. బతుకమ్మ పాటల పండుగను రాష్ట్రమంతంటా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ గోకుల్ నగర్ కాలనీలో ప్రజా ఉద్యమాల పోరాట వనిత, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క సమక్షంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. 'ప్రకృతి రక్షణే ప్రజల రక్షణ' అనే నినాదంతో ఈ ఏడాది బహుజన బతుకమ్మ వేడుకలు జరిగు తయాని తెలిపారు. ఈ వేడుకల్లో మహిళలు వివిధ రూపాల్లో బతుకమ్మను తయారు చేసి సాముహికంగా పూజలు చేయడమే కాకుండా ఆటపాటలతో సందడి చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో గోకుల్ నగర్ కాలనీ ప్రాంగణమంతా సుగంధ పరిమళాలతో వికసించింది. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని చెబుతూ ఇది ఉత్సవం కాదు అడవులను సంరక్షించే ఉద్యమం అని పిలుపునిచ్చారు. ప్రకృతి రక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అడవుల సంరక్షణ నేటి యువత బాధ్యత అని పేర్కొన్నారు. గోకుల్ నగర్ కాలనీ వాతారవరణాన్ని చూస్తుంటే ఇక్కడి కాలనీ వాసులు పర్యావరణ ప్రేమికులని స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజలు ముఖ్యంగా స్త్రీలు బతుకమ్మ ఆవిర్భావాన్ని, అవసరాన్ని అర్థం చేసుకోవాలి. అవమానం ముందుకు వస్తే తిరుగుబాటు బతుకమ్మతో మొదలవ్వాలి, ప్రపంచం అంతా గుర్తించి జరుపుకుంటున్న బతుకమ్మకు నేటికి గ్రామాల్లో కులపిచ్చి నమ్మకాలతో దూరంగా ఉంటున్న ప్రజల్లో అవగాహన, ఆసక్తి కలిగించి ముందుకు తీసుకురావాలి చూచించారు. తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డ అవసరమైనప్పుడు నేను దేనినైనా ఎదిరించి నిలబడుతా అనే ధైర్యానికి గుర్తుగా చేతిలో బంగారు బతుకమ్మతో నిలబడాలని అన్నారు. గోకుల్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాపోలు రాములు, సీనియర్ జర్నలిస్ట్ మల్లయ్య, కె. రాజు, వివిఎస్ఎన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లావణ్య, లక్ష్మి, విజయ, పుష్పలత, ఇందిరా తదితరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రూ. లక్ష విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురు లబ్ధిదారుల సోమవారంషాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను అంద జేసారు. నియోజకవర్గంలో వేముల సత్యనారాయణ, కుర్ర మనిశేఖర్ గౌడ్, మాధగుంట లక్ష్మిలకు లక్ష రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రజా పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు



వైద్యాని కైన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, బైరి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, మహేందర్ రెడ్డి, మక్బూల్ బాయ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ (జమ్మిగడ్డ) పిహెచ్ సి లో బోరుకు మరమ్మత్తులు

## - ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు



**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (జమ్మిగడ్డ)లో గత కొన్ని నెలల క్రితం పూడి పోయిన బోరును స్థానిక కాంగ్రెస్ నేతలు సొంత నిధులతో మరమ్మతు చేయించారు. కేసింగ్ తోపాటు బోరును డ్రిల్లు చేయించారు. వాటర్ పైపులు, స్టార్టర్ బిగించారు. దీంతో పిఎస్ సి లో నీటి సమస్యకు పరిష్కారం లభించింది. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు



కంసాని సీతారాంరెడ్డి, కొత్త అంజిరెడ్డి, అల్లూరయ్య, సుంకు శ్రీకాంత్ రెడ్డి, చిన్న రెడ్డప్పరెడ్డి బోరును ప్రారంభించారు. బోరును మరమ్మతు చేయించడం పట్ల పిహెచ్ సి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్ సిలో ఏవైనా సమస్యలు ఉ ంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాకాల రాజు, ఎస్.కె సలీం, పీరా, దస్తగిరి, దుబాయ్ రావు, రెహమతుల్లా, సత్యనారాయణ, సింగం కిరణ్, మామిడి శీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్ పి హెూదా సాధించిన సబితా నాయక్

## - సబితాను ఘనంగా సన్మానించిన శ్రీనివాస్ రెడ్డి

## - రేవంత్ రెడ్డి పై చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించిన ముప్పు

**నాగారం, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు పరిధిలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ధరావత్ హరినాయక్ మూడవ కుమార్తె ధరావత్ సబితా నాయక్ గ్రూప్ వన్ ఎగ్జామ్ లో 303 వ ర్యాంక్ సాధించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి నాగారం మున్సిపాలిటీ 13వ వార్డులో ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ గ్రూప్ 1 ఫలితాల ర్యాంకు సాధించి డిఎస్ పి హెూదా సాధించడానికి కృషి చేసిందన్నారు. గ్రూప్ 1 ఫలితాల విడుదలను ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా



ఖండించారు. అభ్యర్థుల ఎంపికలో సీఎం రేవంత్ రెడ్డి మూడు కోట్లు ఆశించి డిఎస్ పి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ పై మండిపడుతూ అసత్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి. దశరథ్ నాయక్, పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ నర్సింగ్ రావు, బద్దం ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు





**కీసర, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలను నాగారం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సోమవారం కీసర మండల పరిధిలో నెలకొల్పిన పలు అమ్మవార్ల మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా కీసరలోని బోగారం, నాగారం మున్సిపల్ పరిధిలోని సత్య నారాయణ కాలనీలలో నెలకొల్పిన అమ్మ వారి మండపాలలో పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, అన్నంరాజు సుమిత్ర సురేష్, జంగం రాము, సుంకరి నరేందర్ రెడ్డి, రాంశెట్టి శ్రీకాంత్,మల్కాజిగిరి పరశురాం, సుంకరి ప్రభాకర్ రెడ్డి,కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్బంగా ప్రత్యేక పూజలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** :గాజుల రామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మండపంలో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా 129 సూరారం డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్లకంటి ప్రతాప్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి,కూన మహేష్ గౌడ్, శ్రవణ్, శివ, హేమంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల నిజమైన పండుగ సద్దుల బతుకమ్మ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ)** : తెలంగాణ ప్రజలు శక్తి స్వరూపిణి గౌరమ్మను తయారు చేసి ప్రకృతితో మమేకమై పూల రూపంలో అమ్మ వారిని కొలుస్తూ అమ్మవారిని కొలిచే తెలంగాణ ప్రజల నిజమైన పండుగ సద్దుల బతుకమ్మ వేడుక అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవార ంకుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



# సంపాదకీయం

## ఢీ అంటే ఢీ..!?

సొంత పార్టీతోనే ఢీ అంటే ఢీ అనేలా సవాల్ విసురు తున్నారు. వ్యూహాత్మక కార్యాచరణతో గులాబీ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మద్యం కుంభకోణం ఆరోపణలతో జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కవిత తన సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం, ఆ తర్వాత మీడియా సమావేశంలో తన లేఖను బయటపెట్టిన వారి పేర్లు వెల్లడి చేయాలని పార్టీని డిమాండ్ చేయడం తెలిసిందే. సమయం, సందర్భం చిక్కినప్పుడల్లా గులాబీ ముఖ్య నేతలపై కవిత రాజకీయ విమర్శలు చేస్తూనే ఉన్నారు. కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీలో సీని యర్ మహిళా నాయ కురాలు, తెలం గాణ ఉద్యమ నాయకురాలు. గులా బీ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన మహిళా నేత. ప్రస్తుతం ఆ పార్టీ నుండే ఎమ్మెల్సీగా పని చేస్తున్నారు. అంతేకాకుండా, స్వయానా బీఆర్ఎస్ చీఫ్ కూతురుగా పార్టీలో గుర్తింపు పొందిన నేత. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయ పరిణామాలకు తగ్గట్టుగా తనదైన రాజకీయ భాష్యాన్ని తన చర్యల ద్వారా కవిత చెప్పకనే చెబుతున్నారు. పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగానే మీడియా ముందు కవిత తన ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.అంతటితో మౌనంగా ఉండని కవిత, తన ఆధ్వర్యంలో నడిచే తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా పలు చర్యలు చేపట్టారు. మరోవైపు, కాళేశ్వరం కమిషన్ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ పార్టీ చేయనిది తాను కేసీఆర్ కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించి, పార్టీకి, పార్టీ కార్యకర్తలకు తనదైన శైలిలో రాజకీయ సందేశం పంపారు. ఆ తర్వాత బీసీ ఉద్యమ కార్యాచరణను ఎత్తుకొని మరోసారి ఇందిరా పార్కు వద్ద ధర్నా చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అనుమతి లేకుండానే తాను ఆయా రాజకీయ పార్టీల నేతలను కలుసుకుని మద్దతు కోరడం విశేషం. ఈ చర్యలతోనే కవిత తన సొంత దారి తాను చూసుకుంటున్నానన్న సందేశం చెప్పకనే చెప్పారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు రాసిన లేఖ బయటపడిన నాటి నుండి కవిత తెలంగాణ భవన్ గడప తొక్కలేదు. అంతేకాదు, కేసీఆర్ నుండి కూడా ఎలాంటి ఆహ్వానం రాలేదు. చివరకు ఫాంహౌస్ నుండి కాళేశ్వరం కమిషన్ ఎదుటకు కేసీఆర్ బయలుదేరే సమయంలో కూడా కవిత దూరం దూరంగానే తండ్రిని ఫాలో అవ్వడం, మీడియాకు రిలీజ్ చేసిన దృశ్యాల్లో కనిపించడం విశేషం. అయితే అక్కడ ఏం జరిగిందన్నది మనం చెప్పలేం కానీ, రాజకీయ చతురుడైన కేసీఆర్ మీడియా ముందు ఏం చేసినా దానికి ఒక లెక్క ఉంటుందని, మీడియా ముందు ఎవరితో మాట్లాడినా, భుజం మీద చేయి వేసినా కూడా ఒక లెక్క ఉంటుందన్న విషయం గులాబీ పార్టీలో అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది సొంత కూతురు, పార్టీలో సీనియర్ మహిళా నేత అయిన కవిత దూరంగా ఉండటం, కేసీఆర్ కూడా దూరంగా ఉన్నట్లు కనిపించడం కొట్టిపారేసే విషయం ఏమీ కాదు. ఇదిలా ఉంటే, కవిత ఇప్పటి వరకు చేపట్టిన అన్ని కార్యక్ర మాల్లో గులాబీ కండువా ఎక్కడా వేసుకోకపోవడం, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ ఈ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం గమనించాల్సిన మరో విషయం. కేసీఆర్ కోసం ఇందిరా పార్కు వద్ద చేసిన ధర్నాలోనూ తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతి కండువా కప్పుకొని పాల్గొన్నారు. ఆ తర్వాత బీసీ ఉద్యమంలోనూ తన కండువాతో పాటు, బీసీ ఉద్యమానికి సూచిక అయిన నీలి రంగు కండువా కప్పుకున్నారు. ఇక తాజాగా హెచ్ఎంఎస్ కార్మిక సంఘం నేతలతో జరిగిన సమావేశంలోనూ హెచ్ఎంఎస్ కండువా కప్పుకొని మీడియా ముందు కనిపించడం కూడా రాజకీయ సందేశంగానే చెప్పుకోవాలి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే కవిత గులాబీ కండువాను దూరం పెట్టిందని తెలుస్తోంది.ఇక తాజా విషయానికి వస్తే, బీఆర్ఎస్ పార్టీ తనను ఒంటరి చేస్తోందని చెబుతున్న కవిత అందుకు తగ్గట్టుగా తన రాజకీయం ఏంటో చూపిస్తున్నట్లుంది. తెలంగాణలో సింగరేణి కార్మికుల ప్రభావం ఎక్కువే. చాలా నియోజకవర్గాల్లో వీరి ప్రభావం కనిపిస్తుంది. బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇటీవలి ఎన్నికల్లో ఓటమి తర్వాత టీబీజీకేఎస్ పదవి నుండి కవితను తప్పించారు. ఆ స్థానంలో కొద్ది రోజుల క్రితమే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పార్టీ నియమించింది. ఈ పరిణామానికి కవిత కూడా దూకుడుగా స్పందిస్తుండటం చూస్తే ఢీ అంటే ఢీ అని బీఆర్ఎస్ కు సవాల్ విసురుతున్నట్లు కనిపిస్తుంది.ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థకు అనుబంధ ంగా కార్మిక విభాగాన్ని పటిష్టం చేశారు. కొత్త శాఖలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఏ పార్టీతో సంబంధం లేని హెచ్ఎంఎస్ కార్మిక సంఘంతో భేటీ అయి వారితో కలిసి పని చేయనున్నట్లు ప్రకటించారు. ఇది చూస్తుంటే రానున్న రోజుల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే సింగరేణితో సహా ఆయా పారిశ్రామిక సంస్థల్లో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల ఓటమికి కవిత పని చేయాల్సి ఉంటుందనడంలో సందేహం లేదు. ఇదే జరిగితే బీఆర్ ఎస్ తో కవిత అమీ తుమీ తేల్చుకునేందుకు సిద్ధపడినట్లే. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ లో ఎలాంటి రాజకీయ మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ గా ఉంటూ, పార్టీ అనుబంధ కార్మిక సంఘాలు ఉన్నా, మరో పోటీ కార్మిక సంఘంతో కవిత చేతులు కలపడం అనేది పార్టీ లక్ష్మణ రేఖ దాటినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయప డుతున్నారు. ఇది రాజకీయంగా బీఆర్ఎస్ ను బలహీనపరిచే చర్యగా అభివర్ణిస్తున్నారు. పార్టీని కాదని కవిత చేసిన ధర్నాలు ఒక ఎత్తయితే, మరో కార్మిక సంఘంతో కలిసి పని చేస్తానని చెప్పడం మరో ఎత్తు. ఇది నేరుగా పార్టీకి సవాల్ విసిరినట్లే అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ చర్యల ద్వారా తాను బలమైన నాయ కురాలిని అన్న సంకేతాన్ని పార్టీ అధినేత కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పంపుతున్నట్లు అభిప్రాయపడు తున్నారు.అయితే ఇప్పటి దాకా అటు కేసీఆర్ కానీ, కేటీఆర్ కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం, కవితపై క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడం లేదా ఈ అసమ్మతిని తగ్గించేలా పిలిచి మాట్లాడక పోవడం అనేది వ్యూహమా లేక ఇది దీర్ఘకాలికంగా పార్టీకి నష్టం చేస్తుందా అన్నది మాత్రం వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి దుర్మరణం

## - మరొకరికి తీవ్ర గాయాలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ) :** ద్విచక్ర వాహనంపై అర్ధరాత్రి ప్రయాణిస్తున్న ఇద్దరు స్నేహితులు ప్రమాదవశాత్తు డివైడర్ కు ఢీకొని ఒకరు మరణించగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్ రుక్మిణి ఎస్టేట్ లో నివసించే బోయరాజు గౌరవ్ (19) గండి మైసమ్మ పరిధిలోని మహీంద్రా యూనివర్సిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 28న రాత్రి పదిన్నర గంటలకు తన మిత్రుడు రంగా నగర్ లో నివసించే సాయి అక్షిత్ వద్దకు క్రికెట్ చూసి వస్తానంటూ బయలుదేరాడు. అక్కడికి వెళ్లి న తర్వాత ఇరువురు రాత్రి టివి లో క్రికెట్ చూసారు. తెల్లవారుజామున సుమారు రెండు గంటలకు స్నేహితులిద్దరూ ద్విచక్ర వాహనంపై ఐడిపిఎల్ కాలనీకి బయలుదేరారు. వాహనాన్ని బోయరాజు గౌరవ్ నడుపుతుండగా వెనుక వైపున అతని స్నేహితుడు సాయి అక్షిత్ కూర్చున్నాడు. ఐడిపిఎల్ కాలనీ నుండి జగద్గిరిగుట్ట వెళ్లే రోడ్లో బోయరాజు గౌరవ్ నడిపిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో బోయరాజు గౌరవకు తలకు, ఛాతిలో బలమైన గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు. సంఘటనలో బోయరాజు గౌరవ్ స్నేహితుడు వాహనం వెనకాల కూర్చున్న సాయి అక్షిత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ రోడ్డులో ప్రయాణిస్తున్న కొందరు వ్యక్తులు ఇది చూసి సాయి అక్షిత్ తండ్రికి సమాచారం ఇవ్వగా, అతను బోయరాజ్ గౌరవ్ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ప్రమాదస్థలికి వెళ్లి చూడగా బోయరాజు గౌరవ్ అప్పటికే మరణించి ఉన్నాడు. తీవ్ర గాయాల పాలైన సాయి అక్షితను హుటాహుటిన బాలానగర్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. సంఘటనలో గాయపడిన బోయిరాజు గౌరవ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. సంఘటన పూర్వపరాలను పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో చర్లపల్లి కబ్జాలు కూల్చివేత

## - సర్వే నెంబర్ 288లో అక్రమ కట్టడాలను కూల్చివేసిన తహసిల్దార్






**చర్లపల్లి, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ) :** కాప్రా మండలం చిన్న చర్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 288లో అక్రమ కట్టడాలపై నాలా కబ్జాలను కాప్రా తహసిల్దార్ ఆధ్వర్యంలో బుధవారం కూల్చివేశారు. ఈ విషయమై రెవిన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ యంగ్ లీడర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, కడియాల నంద కిషోర్ లు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని సీసీఎల్ఏ ప్రిన్సిపాల్ సెక్రటరీకి లేక రాయడం వల్లే ప్రభుత్వ భూమి కాపాడుకున్నామని తెలిపారు. బండారి లక్ష్మారెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని వారు తెలిపారు. అదే విధంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాల కోసం కేటాయించాలని చర్లపల్లి వాసులు విజ్ఞప్తి చేసారు.

# తహసిల్దార్ల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ) :** తహసిల్దార్ల లాగిన్ ఐడిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి రెవెన్యూ పెండింగ్ అంశాల పై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, ఆర్ఓఆర్, టిజి పాస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహిస్తు త్వరితగతిన పెండింగ్ క్లియర్ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగా సమీక్షించి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకొని



తగిన సూచనలు జారీ చేసారు. ప్రభుత్వ భూములను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కుల, నివాస ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చొరవ తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాం ప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు





**నాగారం, సెప్టెంబర్ 29, (తెలంగాణ దిశ) :** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం నాగారం మున్సిపాలిటీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో నెలకొల్పిన అమ్మవార్లను పలువురు నాయకులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి, బిజెపి నాగారం పట్టణ యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, అశోక్, నాగరాజు, ఉమాశంకర్, సాయికుమార్, సాయి కిరణ్, నిఖిల్, భక్తులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష!


## కేవలం పురుషులకే అన్న నిబంధనపై ఆగ్రహం

## తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. కేవలం పురుషులకే వీటిని రిజర్వ్ చేయడాన్ని సుప్రీం తప్పు పట్టింది. ప్రస్తుత విధానాన్ని అమలు చేయకూడదని తేల్చి చెప్పింది. మహిళలపై పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అర్షనూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది.తాజాగా ఈ అంశంపై తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం.. ఆర్మీ ఉన్నతాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ విభాగంలో పురుషులకు 6.. మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయం. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమే. అంతేగానీ, ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది.

# అధిక స్క్రీన్ టైమ్‌తో పిల్లలకు గుండె జబ్బుల ముప్పు!



న్యూఢిల్లీ : ఇటీవలి కాలంలో అందరూ టీవీలు, స్మార్ట్‌ఫోన్ల స్క్రీన్లకు అతుక్కుపోతున్నారు. గంటలకొద్దీ స్క్రీన్‌లపై గడిపితే ముఖ్యంగా పిల్లల్లో గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని డెన్మార్క్‌లోని కోపెన్ హెగెన్ వర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. 'జర్నల్ ఆఫ్ అమెరికన్ హార్ట్ అసోసియేషన్' కథనం ప్రకారం, కార్డియోమెట బాలిక్ వ్యాధులకు దారితీసే అంశాలకు, స్క్రీన్ టైమ్‌కు మధ్య ఉన్న సంబంధాన్ని పరిశీలించేందుకు వెయ్యిమంది పిల్లలపై సైంటిస్టులు అధ్యయనం చేపట్టారు. 10 ఏండ్లు, 18 ఏండ్ల పిల్లల స్క్రీన్ టైమ్, నిద్ర తీరులను పరిశీలించారు. 'ఎలక్ట్రానిక్ పరికరాలతో అధిక సమయం గడుపుతున్న పిల్లలు, టీనేజర్లలో కార్డియోమెటబాలిక్ వ్యాధులు వస్తున్నాయి. అధిక బీపీ, అధిక కొవ్వు, ఇన్సులిన్ నిరోధకత వంటివి తలెత్తే అవకాశముంది' అని నివేదిక పేర్కొన్నది. రోజువారీ స్క్రీన్ సమయం ప్రతి అదనపు గంట వ్యాధి ప్రమాదాన్ని పెంచుతున్నదని నివేదిక తెలిపింది.

# రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోండి

## వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ

**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండల పరిధిలోని అర్హత గల రైతులు రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ కోరారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు జూన్ 5 వరకు వచ్చిన గతంలో రైతు భీమా చేసుకొని రైతులు మాత్రమే దరహాసు చేసుకోవాలని కోరారు. రైతు భీమా దరఖాస్తు కొరకు కావాల్సినవి ఈ విధంగా ఉన్నాయి దరఖాస్తు ఫారం పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ రైతు ఆధార్ జిరాక్స్ నామిని ఆధార్ జిరాక్స్ పూర్తి చేసి అందజేయాలని పేర్కొన్నారు. దీనికి అర్హత కలుగు రైతులు 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 వరకు మధ్యలో పుట్టిన వారు అర్హులని పేర్కొన్నారు. ఇట్టి దరఖాస్తుల స్థానిక కార్యాల యంలో లేక రైతు వేదికల్లో అందజేయాల్సిందిగా కోరారు.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

**విజయవాడ, తెలంగాణ దిశ:** విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగి ంచడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశం సించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమ ర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సి ఒదే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "అస్త్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా,రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు,నేరగాళ్లను వేగంగా గుర్తించగలు గుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకుసంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగు తున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.



# న్యాయస్థానాలలో గౌరవం, సమానత్వం సంక్షోభం

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** న్యాయ వ్యవస్థ అనేది న్యాయం యొక్క ఆలయం సమానత్వం, న్యాయం, రాజ్యాంగ విలువలు కాపాడబడే స్థలం. అయితే, ఇటీవలి కాలంలో మన కోర్టు రూమ్‌లలో ఒక కలవర పరిచే ధోరణి కనిపిస్తోంది. న్యాయ వ్యవస్థకు ప్రాణం లాంటి అడ్వకేట్లు అవమానానికి, నిర్లక్ష్యానికి, అసమాన వ్యవహారానికి గురవుతున్నారు.

జడ్జిలే కోర్టులో అడ్వకేట్లను తక్కువ చేసి మాట్లాడితే, న్యాయవృత్తికి గౌరవం ఎక్కడ మిగులు తుంది? కోర్టులు నిజంగా న్యాయం చెప్పే సంస్థలా లేక అధికార ప్రదర్శన వేదికలా మారుతున్నాయా?

**కోర్టు ప్రక్రియల్లో ద్వంద్వ వైఖరి**

ప్రభుత్వ న్యాయవాదులు వాయిదాలు లేదా సమయం కోరితే అవి సులభంగా మంజూరవుతున్నాయి. కానీ బాధితుల తరఫున లేదా ప్రైవేట్ పార్టీ తరఫున న్యాయవాదులు సమయం కోరితే, వారి అభ్యర్థనలను కఠినంగా తిరస్కరిస్తున్నారు. ఇది ఒక ప్రాథమిక ప్రశ్నను లేవనెత్తుతుంది. సమానత్వం ఎక్కడ ఉంది..? రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన సమతుల్యం ఎక్కడ ఉంది..?

ఇలాంటి ద్వంద్వ వైఖరి అడ్వకేట్లను మాత్రమే కాదు, సాధారణ పౌరుల న్యాయ వ్యవస్థపై నమ్మకాన్నీ కదిలిస్తుంది. అడ్వకేట్లకే కోర్టులో న్యాయం దొరకకపోతే, సామాన్య ప్రజలకు న్యాయం లభిస్తుందని ఎలా ఆశించగలం?

**రాజ్యాంగానికి అవమానం**

మన రాజ్యాంగం సమానత్వాన్ని, సమాన రక్షణను న్యాయానికి మూలస్థంభాలుగా పేర్కొంది.

కానీ నేటి న్యాయ వాతావరణంలో ఈ విలువలు కనుమరుగైపో తున్నాయి. రాజ్యాంగ ఆత్మను కాపాడటానికి బదులుగా, కొంతమంది కోర్టు ఆచరణలు అసమానత్వం, ఎటు తేల్చుకోలేని వైఖరిని బలపరుస్తున్నాయి.

ఈ పరిస్థితి ఒక అసౌకర్యకరమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. తప్పు కోర్టుల పని విధానంలో ఉందా లేక జడ్జిల ప్రవర్తనలో ఉందా? జడ్జిల బాధ్యతను ఎవరు నిర్ధారిస్తారు? మార్పు కోసం సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే, ఈ వ్యవస్థ ఎప్పుడైనా మారుతుందా?

**ముందుకు సాగే దారి**

నిజంగా మన న్యాయవ్యవస్థ సమానత్వం, రాజ్యాంగ విలువల ప్రతి రూపంగా ఉండాలంటే, కొన్ని కీలక సంస్కరణలు అవసరం:

1. బాధ్యతా పద్ధతులు %–% అడ్వకేట్లు అన్యాయానికి గురైన సందర్భాల్లో జడ్జిల ప్రవర్తనపై పారదర్శక సమీక్ష ఉండాలి.
2. రెండు వైపులకూ సమాన అవకాశాలు %–% అది ప్రభుత్వం కావచ్చు లేదా బాధితుడి తరపు న్యాయవాది కావచ్చు, కోర్టులు ఒకే ప్రమాణాన్ని అనుసరించాలి.
3. బార్ కౌన్సిల్ బలోపేతం %–% అడ్వకేట్ల గౌరవాన్ని కాపాడటంలో, అవమానం లేదా అన్యాయంపై ఫిర్యాదులను పరిష్కరించటంలో బార్ కౌన్సిల్ చురుకుగా ఉండాలి.
4. వ్యవస్థాపక సంస్కరణలు %–% ప్రతి కోర్టు రూమ్‌లో గౌరవం, సమానత్వం, వృత్తిపరమైన మర్యాదను నిర్ధారించే విధంగా విధాన నియమాలను నవీకరించాలి.
5. ప్రజా అవగాహన మరియు చర్చలు %–% పౌర సమాజం, మీడియా, వృత్తి సంఘాలు ఈ అంశాలపై నిరంతరం చర్చలు జరిపి సంస్కరణల కోసం ఒత్తిడి తీసుకురావాలి.

**నా ముగింపు**

న్యాయ వ్యవస్థ తన శక్తి ద్వారా కాకుండా ప్రజల విశ్వాసం, నమ్మకంతోనే తన నైతికతను నిలబెడుతుంది. కోర్టులు తమ ముందు నిలబడ్డ అడ్వకేట్లను గౌరవించకపోతే, న్యాయవ్యవస్థ విశ్వసనీయతే ప్రశ్నార్థకమవుతుంది.

ఇప్పుడు ఈ వాస్తవాలను ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది. కోర్టులు



గుర్తుంచుకోవలసింది ఒక్కటే: అవి అధికారం చూపేందుకు లేవు, న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిపాలనను నిలబెట్టేందుకు ఉన్నవి. అప్పుడే మన రాజ్యాంగం ఆత్మ నిజంగా జీవిస్తుంది.

ఇది నా హృదయపు లోతుల నుండి వచ్చిన బాధ.

గౌరవంతో..,
డాక్టర్ బాల,
సైలాజిస్ట్, సామాజిక–రాజకీయ ఇంజనీర్.





## దూలపల్లి అశోక ఎ లా వెంచర్ లో బతుకమ్మ వేడుకలు....




## దమ్మాయిగూడ జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కీసర, సెప్టెంబర్ 29,(తెలంగాణ దిశ):** దమ్మాయిగూడ జర్నలిస్ట్ కాలనీలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా కాలనీ చౌరస్తాలో బతుకమ్మ పాటలు అనుగుణంగా నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. రాష్ట్ర పండుగగా అధికారిక గుర్తింపు పొంది అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరూర్ నగర్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు చేసుకోవడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు ఆనంద, సంతోషి, లత, సువర్ణ, లక్ష్మి, అరుణ, సరస్వతి, అనన్య, సహజ, రాధిక, దీక్షిత, సత్య, లక్ష్మి, భవిష్య, రేణుక, పల్లవి, శ్రావణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయుల పిల్లలకు 'గ్రీన్ కార్డ్' బెంగ




న్యూఢిల్లీ: అమెరికా ఇమిగ్రేషన్ నిబంధనలు మారనున్న కారణంగా వేలాది మంది పిల్లలు ముఖ్యంగా భారత్‌కు చెందినవారు స్వదేశాలకు తరలిపోవలసిన ముప్పును ఎదుర్కోనున్నారు. తమ తల్లిదండ్రుల గ్రీన్‌కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, హెచ్–1బీ వీసాదారుల పిల్లలు 21 సంవత్సరాలు దాటిన మరుక్షణం తమకు ఇప్పటివరకు ఉన్న రక్షిత ఇమిగ్రేషన్ హోదాను కోల్పోయే అవకాశం ఉంది. చైల్డ్ స్టేటస్ ప్రొటెక్షన్ యాక్ట్(సీఎస్‌పీఏ) కింద పిల్లల వయసును లెక్కించే నిబంధనలకు సంబంధించి అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) తాజా సమాచారాన్ని ప్రకటించింది. గ్రీన్ కార్డులు కోరుతూ 2025 ఆగస్టు 15 తర్వాత దాఖలయ్యే దరఖాస్తులకు కొత్త నిబంధనలు వర్తించనున్నాయి. తాజా నిబంధనల కింద సీఎస్‌పీఏ వయసును లెక్కించడానికి వీసా లభ్యత నిర్ధారణ కోసం వీసా బులెటిన్‌లోని ఫైనల్ యాక్షన్ డేట్స్ చార్ట్‌ని యూఎస్‌సీఐఎస్, విదేశాంగ శాఖ కలసి ఉపయోగించుకుంటాయి. గ్రీన్‌కార్డుల కోసం, ఇమిగ్రంట్ వీసా కోసం సమర్పించే దరఖాస్తుల కోసం సీఎస్‌పీఏ వయసును లెక్కించడం జరుగుతుంది. 2023 ఫిబ్రవరిలో బైడెన్ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానం ప్రకారం గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే అర్హతను సాధించుకున్న హెచ్–1బీ వీసాదారులకు చెందిన కొందరు పిల్లలకు తమ తల్లిదండ్రులతో పాటే అమెరికాలో నివసించే రక్షణ లభిస్తుంది. గ్రీన్‌కార్డు కోసం తల్లిదండ్రులు వెయిటింగ్‌లో ఉండగా పిల్లల వయసు 21 దాటినప్పటికీ తాము అమెరికాలో నివసించే అర్హతను వారు కోల్పోరు. 21 ఏళ్ల లోపు అవివాహిత వ్యక్తులను పిల్లలుగా ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ నిర్వచిస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రీన్‌కార్డు కోసం వేచిచూస్తున్న హెచ్–1బీ వీసాదారుల పిల్లలు 21 ఏళ్లు దాటిన తర్వాత అమెరికాలో నివసించే చట్టపర అర్హత కోల్పోతారు.

## గిరిజనులకు అంబేద్కర్ వర్శిటీ ఉచిత విద్య...




**హైదరాబాద్, తెలంగాణ దిశ :** కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది.డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025–26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది. యూనివర్సిటీ నినాదంకు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుముచెల్లిం చాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది.

## అడవి తల్లిబాటకు శ్రీకారం

**విశాఖపట్టణం, తెలంగాణ దిశ :** ఆ ప్రాంతాల ప్రజలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న సౌకర్యం చివరికి వారి గడపకు రానున్న సమయం ఆసన్నమైంది. కొండలు, అడవులు, లోయల మధ్య ఉంటూ రోడ్డు అనే మాట విని కూడా చూడని గిరిజన ఆవాసాల జీవితం ఇక పూర్తిగా మారబోతోం ది. ఒక నిర్ణయం, ఒక ప్రణాళిక ఇప్పుడు వారిని అభివృద్ధి దిశగా నడిపించబోతుంది. ఈ ప్రణాళిక పూర్తయ్యే సరికి, ఆ ప్రాంతాల ప్రజలకు ఇది నిజమైన పండుగవలె మారనుంది. ఇంతకు ఆ నిర్ణయం తీసుకున్నది ఎవరో కాదు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్. 'అడవి తల్లి బాట' రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో 'అడవి తల్లి బాట' పేరుతో చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం అందనుంది. రూ.1005 కోట్లతో భారీ ప్రాజెక్ట్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పీఎం జన్ మన్ పథకం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి మొత్తం రూ. 1005 కోట్లతో చేపట్టబడింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రహదారి సౌకర్యం లేని ఆవాసాలను కూడా అనుసంధానించేలా రెండు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నా యి. సవాళ్లు, అవరోధాలు.. కానీ అడుగులు ఆగవు అధికారులు సమావేశంలో పనుల ప్రస్తుత స్థితి వివరించారు. కొండలపై ఉన్న ఆవాసాలను కలిపే రోడ్లు వేసేందుకు బండరాళ్లను బద్ధలుకొడుతూ ముందుకు సాగడం వల్ల ఎక్కువ సమయం పట్టుతోందని, అలాగే నిటారుగా ఉన్న ప్రాంతాలు కావడంతో సాంకేతిక జాగ్రత్తలు తప్పనిసరని చెప్పారు. ప్రస్తుతం వర్షాల ప్రభావంతో పనుల వేగం కొంత తగ్గిందని, అయితే ప్రయత్నాలు ఆగలేదని తెలిపారు. అటవీ అనుమతుల సమస్య ? పరిష్కారం దిశగా మొత్తం 128 రహదారి మార్గాలు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండటంతో అటవీ అనుమతులు అవసరమయ్యాయి. వీటిలో 98 మార్గాలకు ఇప్పటికే అనుమతులు వచ్చాయని అధికారులు చెప్పారు. ఇప్పటివరకు 186 పనులు ప్రారంభమయ్యాయని, మరో 20 పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెక్నికల్ ఎవాల్యుయేషన్ ప్రక్రియ జరుగుతోందని వివరించారు. పవన్ కళ్యాణ్ ఏమన్నారంటే? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డోలీరహిత గిరిజన ఆవాసాల లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు కేటాయించి సహకరించారని పవన్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను కూడా వినియోగిస్తున్నాం. ఇన్ని వనరులు ఉన్నందున 'అడవి తల్లి బాట' పనుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి. నిరంతర పర్యవేక్షణతోనే పనులు వేగంగా పూర్తవుతాయి. సవాళ్లు ఎదురైనా ప్రణాళికాబద్ధంగా అధిగమించాలి. అవసరమైతే అటవీ శాఖతో సమీక్ష జరిపి అనుమతులను త్వరగా పొందాలని పేర్కొన్నారు. స్థానికుల భాగస్వామ్యం అవసరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఈ పనుల ప్రాధాన్యతను స్థానికులకు తెలియజేయాలని, తద్వారా వారు కూడా సహకరించేందుకు ముందుకు వస్తారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రహదారి సౌకర్యం లేని ఆవాసాలు తొలిసారి రోడ్డు పొందుతున్నాయి. ఇది కేవలం రోడ్డు కాదు, అభివృద్ధి దారిలో ఒక మలుపు. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి వారిలో నమ్మకం, ఉత్సాహం కలిగించాలని ఆయన స్పష్టం చేశారు. డోలీరహిత ఆవాసాల లక్ష్యం ఈ ప్రాజెక్ట్ పూర్తయితే గిరిజన ప్రాంతాల వాణిజ్యం, విద్య, వైద్య సౌకర్యాలు అన్ని వేగవంతం అవుతాయి. అటు పర్యాటకానికి, ఇటు స్థానికుల ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. రవాణా సౌకర్యం లేని కారణంగా ఇప్పటి వరకు పక్కనున్న పట్టణాలకు చేరుకోవడమే కష్టంగా ఉన్న పరిస్థితి, రోడ్లు అందుబాటులోకి రాగానే పూర్తిగామారిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక నాణ్యత, ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని సంకల్పించింది. 'అడవి తల్లి బాట' విజయవంతమైతే, ఇది ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారే అవకాశం ఉంది. అభివృద్ధి కాంతి ఇప్పటివరకు తాకని గిరిజన ప్రాంతాల గడప దాటబోతోంది.

# గ్రీన్ చానల్, అంబులెన్స్, కోసం సిగ్నలింగ్

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని దష్టిలో పెట్టుకుని... అంబులెన్సులు, అత్యవసర సేవలు, ప్రముఖుల వాహనాల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎం సీ కసరత్తు చేస్తోంది. ఆయా వాహనాలు సిగ్నల్‌కి సమీపింలోకి రాగానే.. ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్ పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులె న్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుంద ని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుం డా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు. హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబ రు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటు తో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది.ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు..జనాలు కూడామాకేంటి..మేం ముందు గా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలామంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడు తుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రవేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.నూతనంగా ప్రవేశపెట్టబోయే సిగ్నలింగ్ వ్యవస్థలో అంబులెన్స్‌లను, అత్యసవర సేవలందించే, ప్రముఖుల కాన్వాయ్ లు వచ్చే సమయంలో గ్రీన్ సిగ్నల్ దానంతట అది పడేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఇందుకోసం ఆయా వాహనం/ వాహనాల నంబర్లు, ఏ మార్గంలో వెళ్తాయన్నదానికి సంబంధించిన సమాచారాన్ని బయలుదేరడానికి ముందే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అందించాలి. అప్పుడు వారుఈ వివరాలను ఐసీసీసీకి పంపుతారు.

## బీసీల వైపే దేశం దృష్టి..

**భూపాలపల్లి, తెలంగాణ దిశ:** దేశవ్యాప్తంగా కోరుకున్నట్లుగానే మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం 2026 నుండి దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, కులగణన జరిగిన తర్వాత జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పిస్తామని బీసీలకు హామీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2026లో నిర్వహించబోయే కులగణనలో చేపట్టే విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఎన్నికల ముందు హామీనిచ్చినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి..రాష్ట్రంలో కులగణన చేపట్టి..బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లను కల్పించేందుకు బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి..ఆ బిల్లుకు ఆమోదం తెలిపి..గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపిస్తే..మూడు నెలల్లో ఆ బిల్లుపై నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తుందని మండిపడ్డారు.10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయవచ్చు. కానీ..జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు స్థానికంగా 42 శాతం రిజర్వేషన్లను పొందకూడదా..? అని మహేందర్ గౌడ్ బిజెపి నాయకులను నిలదీశారు. హిందుత్వం ముసుగులో వంటకాగుతూ..అగ్రవర్ణాలకు, బ్రాహ్మణులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. బీసీల్లో ఉత్పత్తి కులాలు..సేవా కులాలు ఉన్నాయని, దేశంలోని 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలు దేశ సంపదను సృష్టిస్తే..ఆ సంపదనంతా 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు దోచిపెడుతున్న ప్రభుత్వాల భరతం పడతామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. మా సోదరులు ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అది జరగాల్సిందే..చివరకు అగ్రవర్ణాలకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు కానీ సామాజిక వర్గం ఏదైనా ఉందంటే అది బీసీ లేనని..మరీబీసీలు చేసిన పాపం ఏంటని..? ఆయన పాలకులను నిలదీశారు. బీసీలుగా పుట్టడమే మా శాపమా..? ఇదెక్కడి న్యాయం..అందరికీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు..బీసీలకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. బీసీల సమాగ్రాభివృద్ధిని..దేశాభివృద్ధిగా చూసినట్లయితే రాష్ట్రంలో, దేశంలో 60 శాతం జనాభా ఉన్నటువంటి బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినప్పుడే దేశం స్వర్ణ భారత్..అఖండ భారత్ గా విరాజిల్లుతుందన్నారు.

# బీసీలపై ఒక్కసారి ప్రేమ..!

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** కుల రాజకీయాలు బాగా పెరిగిపోయాయి కాబట్టి ఓసీల్లో కూడా ఫలానా కులంవారి ఓట్లు ఎన్ని ఉన్నాయి, బీసీల్లో ఫలానా వర్గం వారి ఓట్లు ఎన్ని ఉన్నాయనే లెక్కలు బయటకు తీసిమరీ గెలుపు లెక్కలు వేసుకుంటారు నాయకులు. ఈ లెక్కలు ఎలాఉన్నా.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీసీలకు మెజార్టీ ఓట్లు ఉంటాయి. గంపగుత్తగా బీసీ ఓట్లు కొల్లగొడితే చాలు ఆ అభ్యర్థి విజయం గ్యారెంటీ. కానీ అది అసాధ్యం అని అందరికీ తెలుసు. అందుకే ఒక్కోసారి ఒక్కో రకంగా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. తెలంగాణలో బీసీ రాజకీయాలు.. తెలంగాణకు ఒక ఎస్సీని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి అప్పట్లో ఆ సామాజిక వర్గానికి మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కానీ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో అందరికీ తెలుసు. ఇక అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఆ పార్టీ చేసింది శూన్యం అనే చెప్పాలి. కాంగ్రెస్ విషయాని కొస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి అతి పెద్ద సాహసం చేసింది కాంగ్రెస్. అంతే కాదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడితో కథ సుఖాంతం కాలేదు. ఆ రిజర్వేషన్లకు కేంద్రం మోకాలడ్డింది. దీంతో మళ్లీ గొడవ మొదలైంది. బీసీలకోసం పాటుపడేది మేమంటే మేమంటూ అన్ని పార్టీలూ చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో బీసీలకు అన్యాయం చేస్తోంది మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు నేతలు. కాంగ్రెస్ పాత్ర ఏంటి..? బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలోఆమోదింపజేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ రిజర్వేషన్ పై రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే చట్టం చెల్లుబాటవుతుంది. కానీ రాష్ట్రపతి కేంద్రం అనుమ తితోనే ఆ పనిచేయాలి, అంటే ఇక్కడ కేంద్రానికి బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచడం ఇష్టం లేదని చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పోరుబాటకు సిద్ధమైంది. అవసరమైతే ఢిల్లీలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో తమ పార్టీ తరపున బీసీలకు 42శాతం సీట్లు కేటాయించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. అదే జరిగితే, బీసీల ఓట్లు కాంగ్రెస్ వైపు మరలుతాయనడంలో సందేహం లేదు. బీజేపీ ఏమంటోంది? బీసీ బిల్లుని అడ్డుకుంటున్నారన్న అపవాదు బీజేపీపై ఉంది. అయితే తెలివిగా ఆ పార్టీ తప్పించుకోవాలని చూస్తోం ది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ప్రకారం 42 శాతంలో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు కలిపే ఉన్నాయని, కేవలం బీసీలకు 32శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయని అంటున్నారు బీజేపీ నేతలు. అందుకే తాము ఆ బిల్లుని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేష్లు తీసేసి కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వెంటనే ఆ బిల్లుకి ఆమోద ముద్ర వేయిస్తామని అంటున్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం అంటున్న బీజేపీ, బీసీలపై ప్రేమ చూపిస్తున్నట్టుగా కలరింగ్ ఇస్తోంది. బీఆర్ఎస్ వాదన ఏంటి? బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో బీఆర్ఎస్ సందిగ్ధంలో ఉంది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీబిల్లు ఆమోదానికి అడ్డుపడుతోందని అంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో బీసీ రిజర్వేషన్ గురించి ఎందుకు ఆలోచించలేదనే ప్రశ్న వస్తే మాత్రం సమాధానం చెప్పడానికి బీఆర్ఎస్ నేతలు తడబ డుతున్నారు. బీసీ గర్జన అంటూ హడావిడి చేశారు కానీ, చివరకు చప్పబడ్డారు. కొత్తగా కవిత బీసీ రాగం అందుకోవడం కూడా పరోక్షం గా బీఆర్ఎస్ ని ఇరుకునపెడుతోంది. బీఆర్ఎస్ 9 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం ఊసే ఎత్తని కవిత, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ నాయకుల విగ్రహాలంటూ హడావిడి చేయడం హాస్యాస్పదంగా మారింది. ఇక బీసీ బిల్లు విషయంలో కవిత కాంగ్రెస్ ని సమర్థిస్తున్నా.. అది చట్టంగా మారకపోవడంలో ఆ పార్టీ ఉదాసీనత కూడా ఉందని అంటోంది. మూడు పార్టీల్లో ఎవరికి బీసీలపై ఎక్కువ ప్రేమ ఉంది, ఎవరిది కపట ప్రేమ అని చెప్పడం కాస్త కష్టమే. కానీ అన్ని పార్టీలకు బీసీలఓట్లు మాత్రం కావాలి, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాన్ని అనుభవించాలి అని ఉంటుంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ ముందడుగు వేయడం మిగతా పార్టీలకు ఇబ్బందిగా మారింది. బీసీ బిల్లు చట్టంగా మారితే కచ్చితంగాఅది కాంగ్రెస్ ఘనతే అవుతుంది. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్అన్నీ తానై చేసినా.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఇటు ఏపీలో పార్టీ పూర్తిగా శవాసనం నుంచి కదలనంటోం ది. బీసీ బిల్లు విషయంలో అయినా క్రెడిట్ తీసుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందో లేక వెనకబడుతుందో చూడాలి.




## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

**ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా**

గాంధీనగర్: బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు– బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు–ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# వైజాగ్ లో పేకాట క్వీన్స్



**విశాఖపట్టణం, తెలంగాణ దిశ :** కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడుమహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోం దని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలోచెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలు గా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్‌రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదుతర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానం తో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెల కొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసు లు రంగంలోకి దిగారు.టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది.అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగిఅరెస్టు చేసినట్లు ప్రచారం జరుగు తోంది. అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుబడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట.

# జంతు సంబంధ పాలను తాగలేరా..?



పాలను తాగడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. చిన్నారులకు పోషణ లభించాలంటే కచ్చితంగా పాలను తాగించాల్సి ఉంటుంది. దీంతో వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. ఇక పెద్దలు కూడా కొవ్వు తీసిన పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పాలలో లాక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అందరికీ పడదు. అందువల్ల పాలను తాగితే కొందరికి పడవు. అలర్జీలు వస్తాయి. అయితే అలాంటి వారు వృక్ష సంబంధ పదార్థాలతో తయారు చేసిన పాలను తాగవచ్చు. సాధారణ పాలకు ప్రత్యామ్నాయంగా ఇవి పనిచేస్తాయి. సాధారణ పాలలో ఉండే పోషకాలు అన్నీ ఈ పాలలోనూ ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ పాలలో లాక్టోజ్ ఉండదు. ఫలితంగా ఈ పాలను ఎవరైనా తాగవచ్చు. పాలు అంటే అలర్జీ ఉన్నవారు వృక్ష సంబంధమైన పాలను తాగుతుంటే పోషకాలను పొందవచ్చు. అలర్జీలు రావు. వృక్ష సంబంధమైన పాలలో పలు రకాలు కూడా ఉన్నాయి.

**బాదంపాలు..:** వృక్ష సంబంధమైన పాల విషయానికి వస్తే బాదంపాలను మొదటి స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మార్కెట్‌లో మనకు బాదంపాలు లభిస్తాయి. కానీ వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది. కనుక బాదంపాలను మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసి తాగవచ్చు. సాధారణ పాలు అంటే ఇష్టం లేని వారు లేదా ఆ పాలు పడని వారు బాదంపాలను తాగవచ్చు. బాదంపప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి వాటిలో నీళ్లు పోసి మిక్సీ పట్టాలి. అనంతరం వడకట్టాలి. దీంతో బాదంపాలు రెడీ అవుతాయి. ఈ పాలలో అవసరం అనుకుంటే కాస్త తేనె వేసి తాగవచ్చు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ, మెగ్నిషియంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి.

## అవి ఇష్టం లేదా..? అయితే వృక్ష సంబంధ పాలను తాగండి..!

అందువల్ల బాదంపాలను తాగితే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**సోయాబీన్స్ పాలు..:** సోయాబీన్స్‌తోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. సోయాపాలు కూడా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. కానీ వీటిని కూడా ఇంట్లోనే తయారు చేసి తాగితే మంచిది. ఈ పాలలో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి.

శరీరాన్ని శక్తివంతంగా మారుస్తాయి. ఈ పాలను మనం వంటల్లో కూడా ఉపయోగించవచ్చు. అలాగే కొబ్బరితో పాలను తయారు చేసి కూడా తాగవచ్చు. ఇందుకు గాను పచ్చి కొబ్బరిని ఉపయోగించాల్సి ఉంటుంది. కొబ్బరిలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, మాంగనీస్ ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.

**ఓట్స్ పాలు..:** గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, హార్ట్ ఎటాక్ రాకుండా చూడడంలో ఓట్స్ ఎంతగానో సహాయ పడతాయి. అయితే వీటితోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఓట్స్‌లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక బి విటమిన్లతోపాటు ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఓట్స్‌ను తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఇక జీడిపప్పుతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఈ పాలలో జింక్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పాలను సూప్‌లు, స్మూతీలు, కాఫీలో కూడా ఉపయోగించవచ్చు. అలాగే బియ్యంతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో పిండి పదార్థాలు, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇలా జంతువులు పాలు పడని వారు లేదా ఆ పాలు అంటే ఇష్టం లేని వారు వృక్ష సంబంధ పదార్థాలతో చేసిన పాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. ఈ పాలతోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చిక్కుల్లో చిన్నారి కళ్లు



ఇప్పటితరం పిల్లలకు కళ్లద్దాలు త్వరగా వచ్చేస్తున్నాయి. వయసు పెరిగే కొద్దీ అద్దాల వాడకం సహజమే. కానీ, చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి. స్క్రీన్లకు అతుక్కుపోవడం: ఇప్పటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు. వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది.ఆటలు లేని జీవితం: ఆరు బయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటి గోడలకే పరిమితమై పోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడి పోతున్నాయి.


చెడు తిళ్లు: కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ, సి, ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్ వెంట పరిగెడుతున్నారు. కంటిచూపు తగ్గడానికి పోషకాహారం తినకపోవడమూ ఓ కారణమే.

చదవడంలో ఇబ్బందులు: తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతున్నాయి.

పరిష్కారాలివి: పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే 20 20 20 నియమాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి.పిల్లలను ఆరుబయట ఆడుకోనివ్వాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. క్యారెట్లు, పాలకూర, టమాటా, చిలగడదుంప, బాదం, వాల్‌నట్స్ మొదలైన వాటితో కూడిన పోషకాహారం పిల్లలకు తినిపించాలి.కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలి. కళ్లను వృత్తాకారంలో తిప్పుతూ ఉండమనాలి.

# ఉల్లికాడలతో సూప్ తయారు చేసి తాగితే..

## ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయంటే.. ఆశ్చర్యపోతారు..!




ఉల్లికాడలు మనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. కానీ వీటిని చాలా మంది అంతగా వాడరు. ఉల్లికాడలను కొందరు కూరల్లో వేస్తుంటారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే ఇవి అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లికాడల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఉల్లికాడలను తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా లేదా ఉల్లికాడలతో జ్యూస్ తయారు చేసి రోజూ 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తున్నా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఉల్లికాడల్లో కెమోఫెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక ఫ్లేవనాయిడ్. రక్తనాళాలపై పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తం సాఫీగా ప్రసారం అయ్యేట్లు చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది.

బీపీ నియంత్రణలో..: ఉల్లికాడలను తరచూ తీసుకుంటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది. వీటిల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని తరచూ తింటే ఎముకలు దృఢంగా మారి, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూస్తాయి. ఉల్లికాడల్లో ఉండే ఫోలేట్లు గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ఉల్లికాడలను తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఉల్లికాడల్లో క్రోమియం అధికంగా ఉంటుంది. కాబట్టి తరచూ వీటిని తింటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి ఉల్లికాడలు ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటి జ్యూస్‌ను సేవిస్తుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి..: దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో తయారు చేసే సూప్‌ను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఆయా సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. ఉల్లికాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి బయట పడవచ్చు. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను కూడా శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఉల్లికాడల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో రోగాల నుంచి శరీరానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఉల్లికాడలను తినడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాదని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

క్యాన్సర్ రానీయవు..: ఉల్లికాడల్లో పెక్టిన్ అధికంగా ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఉల్లికాడల్లో క్వర్సెటిన్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అలాగే అధికంగా బరువు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా ఉల్లికాడలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# అతి చల్లని నీరు అనారోగ్యదాయకం!



ఎండల్లో చాలామంది చల్లని నీరు తాగడానికే ఇష్టపడతారు. అయితే ఈ రోజుల్లో అందరూ అతి చల్లటి నీటి కోసం ఫ్రిజ్‌లో భద్రపర్చిన నీళ్లనే ఎక్కువగా ఎంచుకుంటారు. ఇది బాగా చల్లగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని చాలా దెబ్బ తీస్తుందని నిపుణులు చెబుతున్నారు.


మలబద్ధకం : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల మలబద్ధక సమస్య వస్తుంది. ఎండ నుండి నీడకు వచ్చిన వెంటనే ఈ నీరు తాగినప్పుడు పేగులు కుంచించుకుపోతాయి. పొత్తికడుపు నొప్పి ఏర్పడుతుంది. తద్వారా మలబద్ధకం, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గుండె వేగంపై ప్రభావం : వేసవి కాలంలో ఫ్రిజ్ నీటిని ఎక్కువగా తాగడం వల్ల హృదయ స్పందన రేటు తగ్గుతుంది. ఇది గుండెపోటుకు కూడా కారణం కావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై కూడా చెడు ప్రభావం పడుతుంది.

తలనొప్పి రావొచ్చు : ఫ్రిజ్ నీరు ఎక్కువసార్లు తాగడం వల్ల బ్రెయిన్ ఫ్రీజ్ సమస్య కూడా వస్తుంది. ఈ నీరు నరాల్లోకి చేరిన వెంటనే మెదడుకు సందేశాలు పంపుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది తలనొప్పి సమస్యను కలిగిస్తుంది.

శక్తి తగ్గుతుంది : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల జీవక్రియ వ్యవస్థ మందగించి, కొవ్వునుసరిగ్గా విడుదలచేయలేరు. కొన్నిసార్లుఇది బలహీనత, అలసటను కూడా కలిగిస్తుంది. కాబట్టి ఫ్రిజ్‌లో చల్లబడిన నీటి కంటే మట్టి కుండల్లో చల్లబడిన నీటిని తాగడం మంచిది.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..?

## అయితే ఈ ఆహారాలను తినండి..!




ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు, వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సరైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు.

బాదంపప్పు..: వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాలను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ కూడా లభిస్తుంది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు తినదగిన ఆహారాల్లో బాదంపప్పు మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి వాటిని పొట్టు తీసి తినాలి. ఈ పప్పునురాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మంచిది. వ్యాయామం చేశాక తింటే కోల్పోయిన శక్తి మళ్లీ వస్తుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పులు తగ్గుతా యి. మరుసటి రోజు మరింత ఉత్సాహంగా వ్యాయామం చేస్తారు.

నారింజ పండ్లు..: బాదంపప్పుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు రాకుండా చూస్తాయి. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఎంత వాకింగ్ లేదా రన్నింగ్ చేసినా నొప్పులు అనేవి ఉండవు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బాదంలో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జంక్ ఫుడ్ తినకుండా చూస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇలా ఆయా వ్యాయామాలు చేసేవారు బాదంపప్పును తింటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే నారింజ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి కండరాలకు శక్తిని అందిస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి రావు.

చిలగడదుంపలు..: వ్యాయామం చేసేవారు చిలగడదుంపలను కూడా తింటుండాలి. వీటిల్లో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులు తగ్గేందుకు సహాయం చేస్తాయి. కాబట్టి వ్యాయామం చేసేవారు ఈ దుంపలను కూడా కచ్చితంగా తింటుం డాలి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తినాలి.

# బాల్యంలోనే.. ఆర్థిక అక్షరాస్యత



నేటితరం తల్లిదండ్రులు.. పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచుతున్నారు. ముఖ్యంగా.. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వాళ్లే ఈ ట్రెండ్‌ను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. అయితే, ఇలా పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచడం ఏమాత్రం మంచిదికాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పిల్లలకు బాల్యంనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. లేకుంటే.. భవిష్యత్తులో దుబారాకు మారుపేరుగా నిలుస్తారని హెచ్చరిస్తున్నారు.

పిల్లలకు అడిగినంత కాకుండా.. తక్కువ పాకెట్ మనీ ఇవ్వండి. ఎక్కువ కావాలంటే.. ఇంటిపనులు చేసి సంపాదించుకోవాలని చెప్పండి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంటి పనులు నేర్చుకుంటారు. డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకుంటారు. వారికి పని విలువ, డబ్బు విలువ తెలియడంతోపాటు, క్రమశిక్షణ కూడా అలవడుతుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనం నుంచే పనులు చేయడం నేర్పించాలి. డబ్బు సంపాదించడం ఎంత కష్టమో వాళ్లకు అర్థమయ్యేలా చూడాలి. పిల్లలకు మామూలు కిడ్డీ బ్యాంకులకు బదులుగా.. గ్లాసుతో తయారైన కిడ్డీ బ్యాంకులను ఇవ్వండి. అందులో జమచేసే డబ్బులు రోజురోజుకూ పెరుగుతూ వారికి కనిపిస్తుంటే.. వారిలోనూ డబ్బులు ఇంకాఇంకా పొదుపు చేయాలన్న ఆసక్తి పెరుగుతుంది. మీ నెలవారీ ఖర్చులు, ఇంటి బడ్జెట్ గురించి పిల్లలకు చెప్పండి. మీ సంపాదన, ఖర్చులు, పొదుపు.. ఇలా అన్ని విషయాలను వారితో పంచుకోండి. దీనివల్ల మీ ఆదాయానికి తగ్గట్టుగానే ఖర్చు చేయడం అలవాటుగా మార్చుకుంటారు.

డబ్బులను ఖర్చు పెట్టేముందు.. ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా పిల్లలకు మార్గనిర్దేశం చేయండి.

# అది తుప్పు కాదట "నిప్పే"నట?



ఆ"నిప్పు"కు తుప్పు పట్టడం ఏమిటి? అది సాధ్యం కానే కాదు. అసాధ్యం అని తేల్చివేశాయి భారతీయ వ్యవస్థలు. ఐదారేళ్లల్లో అత్యంత సులభంగా లక్షల కోట్లు పోగేసిన భారతీయ ప్రపంచ కుబేరుడు ఒకాయన ఉన్నాడు కదా. ప్రపంచానికి ఎవరూ పరిచయం చేయనక్కర లేని వ్యక్తి ఆయన. ఈ దేశంలోనే కాదు, మొత్తం ప్రపంచానికే అతి స్వల్ప కాలంలోనే సుపరిచితుడిగా మారిపోయిన అత్యంత సంపన్నులైన అతి కొద్ది మంది ప్రపంచ బిలియనీర్లలో ఒకడిగా మారిపోయిన ఆ వ్యక్తి ఎవరో ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. ఆ "నిప్పు" మన దేశ ఏలిక గారికి అత్యంత ఆత్మీయ ఏకైక స్నేహితుడనేది ఏ మాత్రం దాచిపెట్ట నక్కరలేని బహిరంగ సత్యం. సదరు "నిప్పు" గారు ఇప్పటి మన దేశ ఏలికకు పూర్వ స్నేహితుడు. దేశ ఏలికగా ఎన్నిక కాకముందు నుంచే ఒక రాష్ట్ర పాలకుడిగా ఉన్న నాటి నుంచే హితుడు, సన్నిహితుడు, ఆత్మీయుడు. ఇది కూడా బహిరంగ సత్యమే. 2014 దేశ సార్వత్రిక ఎన్నికల వేళ ఇప్పటి మన ఏలిక గారు ఈ నిప్పు గారి సొంత విమానంలో దేశమంతా సుడిగాలి పర్యటనలు జరిపిన సంగతి మొత్తం ప్రపంచానికీ తెలిసిన సత్యం. అలాంటి "నిప్పు" మీద అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ అనే విదేశీ సంస్థ తప్పుడు ఉద్దేశ్యాలు, ఈర్ష్యలతో, భారత దేశ ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేసి "పరువు"కు భంగం కలిగించటం అన్యాయం కదా. ఆ "పరువు"కు మచ్చ అంటుకోవడంతో సదరు "నిప్పు" గారు రెండేళ్లుగా ఎంతో కుమిలిపోయారు. తీవ్రమైన మానసిక వేదనకు లోనయ్యారు. ఆ "నిప్పు" వేదనను చూసి "దేశ భక్త కోటి" ఆందోళన చెందింది. ఎంతో ఆవేదనకు లోనైంది. ఆరోపణలు చేసిన వారిపై, వాటిని సమర్థించిన వారిపై "దేశ భక్త కోటి" ఆగ్రహం, ఆవేశాలను వ్యక్తం చేసింది. దేశభక్త కోటి "దేశ భక్తి" ఉప్పొంగి దేశవ్యాప్తంగా ఏరులై పారింది. నిప్పులు చెరిగింది. ఈ దేశానికే ప్రతీక అయిన ఆ "నిప్పు" పై తప్పుడు ఆరోపణలా!? అంటూ కదంతొక్కి వీధుల్లో కాకుండా సోషల్ మీడియాలో అతి పెద్ద "ఉద్యమమే" నిర్వహించింది. అలాంటి నికార్సయిన "నిప్పు" తన వ్యాపారంలో ఎలాంటి పొరపాటు, తప్పు, నేరం, అక్రమం ,ఘోరం, పాపం,అన్యాయం చేయలేదని సెబి సెక్యూరిటీస్ ఎక్స్ చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తాజాగా తేల్చి పడేసింది. దీంతో ఆ నడమంత్రపు కుబేరుడు తుప్పు కాదని, "నిప్పు" తేలిపోయింది. కాదు కాదు అలా అని సెబి తేల్చివేసింది. ఆయనకు ఇక ఎలాంటి "శీల పరీక్షలు" చేయనక్కర లేదని ఢిల్లీలోని ఒక జిల్లా కోర్టు కూడా ప్రకటించింది. ఆయనపై ఇక ఎవరూ ఆరోపణలు చేయడానికి ఎంత మాత్రం వీలు లేదని ఒక ఆదేశమే ఇచ్చి పడేసింది ఆ కోర్టు. ఇంత వరకు ఆయనపై ప్రచారంలో ఉన్న కథనాలు, ఆడియోలు, వీడియోలు అన్నీ సామాజిక మాధ్యమాల నుంచి తొలగించి పారేయాలని ఆ కోర్టు హుకుం జారీ చేసింది. ఆయా కథనాలను రూపొందించి ప్రచారంలో పెట్టిన వారు అందరూ సదరు మన "నిప్పు" గారికి క్షమాపణలు చెప్పా లని ఆదేశించింది ఆ కోర్టు. ఇక ముందు ఆ "నిప్పు" పై అలాంటి కథలు, కథనాలు, ప్రచారం, ప్రసారం చేయడానికి ఎంత మాత్రం వీలు లేదని కూడా తీర్పులో పేర్కొన్నది ఆ కోర్టు. ఒకవేళ ఎవరైనా అలాంటి తప్పుడు ప్రచారాలకు ఎవరైనా పాల్పడితే కఠిన శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది ఆ కోర్టు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ సదరు "నిప్పు" గారిని ముట్టుకుంటే మాడి మసైపోతారని హెచ్చరించింది ఆ కోర్టు. అయితే..అలా చేసే ఆరోపణల్లోని నిజానిజాలను ఆ "నిప్పు" సంబంధించిన సంస్థ మాత్రమే తేల్చి వేస్తుందని కూడా ఆ కోర్టు ప్రకటిం చింది. ఒకరిపై ఆరోపణ వస్తే వాటిలోని నిజానిజాలను తటస్థ వ్యక్తులు, మూడో పక్షం లేదా అలాంటి సంస్థలు విచారణ జరపడం అనేది ఆధు నిక కాలంలో మనం చూస్తున్న సంప్రదాయం కదా. కానీ ఇక్కడ ఆ సంప్రదాయం అక్కరలేదని ఆ కోర్టు తేల్చి వేసింది. ఆరోపణలు ఎదుర్కొనే ఆ "నిప్పు", దానికి సంబంధించిన సంస్థలే చేయవచ్చునని తేల్చి చెప్పింది ఆ కోర్టు. అదీ ఆ "నిప్పు" ఆ "నిప్పు" నడిపించే సంస్థ స్థాయి మరి.దీంతో ఆ "దేశభక్త కోటి" ఊపిరి పీల్చుకొని ఊరట చెంది ఉంటుంది. ఇప్పుడు వారికి సంబరాలు, ఉత్సవాలు చేసుకునే అత్యంత శుభ సమయం కాబోలు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా మిఠాయిలు పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# ఊరు, వాడల అభివృద్ధికి ప్రణాళిక ఏది?



గ్రామాలు, వాడలు దేశానికి వెన్నెముక అన్న మాట వాస్తవం. కానీ నేటికీ అవి అభివృద్ధి అంచునే నిలిచిపోయాయి. ఈ చేదు వాస్తవాన్ని నిస్సంకోచంగా రాసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఒక పత్రికలో రాసిన వ్యాసం ప్రజాస్వామ్యానికి ఒక అద్దం పట్టింది. ఆయన గళం కేవలం ఒక ప్రజా ప్రతినిధి స్వరం కాదు, కోట్లాది గ్రామీణుల హృదయధ్వని. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు కాగితం మీదే కాకుండా వాస్తవంలో ఫలించాలంటే ఖచ్చితమైన డేటా అవసరం. "జనాభా గణనలో నిజాయితీ లేకుంటే ప్రణాళికలు వృథా" అని శ్రీనివాస్ రెడ్డి గారు గట్టిగా హెచ్చరించారు. ఇది ప్రస్తుత వ్యవస్థలో ఉన్న పెద్ద లోపాన్ని బయటపెట్టింది. ఒక ప్రధాన ఆంధ్రజ్యోతి పత్రికలో రాసిన వ్యాసం అనేక మౌలిక అంశాలపై చర్చించింది.నిధులు కేటాయించడం కాదు, అవి వాడలకు చేరడమే అసలు సమస్య. మధ్యవర్తుల దోపిడీ, అవినీతి కారణంగా అభివృద్ధి సగం దారిలోనే ఆగిపోతుందని ఆయన చెప్పిన వాస్తవం అందరికీ తెలిసినదే. గతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చర్చించిన అంశాలనే ఆయన లోతుగా వాదించారు.అధికార పార్టీ శాసన సభ్యుడిగా ఉండి గూడ ఆయన గ్రామీణ అభివృద్ధి రాజీపడని సూచనలు చేయడం సాహసమే . రాజకీయ పార్టీలకు ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాలు గుర్తొస్తున్నాయన్న ఆయన వ్యాఖ్యలు అక్షర సత్యం. ప్రజాస్వామ్యం అర్థవంతం కావాలంటే ప్రజలు నాయకులను ప్రశ్నించాలి, హామీలను గుర్తు చేయాలి అని ఆయన సూచన నూరు శాతం సరి యైనది. గ్రామ ప్రణాళికల్లో స్థానికుల వాణి ప్రతిధ్వనించాలి. సమస్యలను బాగా తెలిసిన వారే పరిష్కార మార్గాలు చూపగలరన్న ఆయన అభిప్రాయం గ్రామ స్వయంపాలనకు బలాన్నిస్తుంది.పట్టణాల ఫ్లైఓవర్ల కంటే గ్రామాల తాగునీరు, విద్యుత్, వైద్యం ముఖ్యమని ఆయన వ్యాఖ్య అభివృద్ధి యొక్క అసలైన అర్థాన్ని మనకు గుర్తు చేస్తుంది. పట్టణాలు మాత్రమే ఎదిగితే దేశం ముందుకు సాగదని ఆయన చెప్పిన దృఢమైన అభిప్రాయం సమాజానికి మార్గదర్శకం.యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాసం ఒక ఆవేదన మాత్రమే కాదు.అది ఒక ఆదర్శం. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం ఈమూడు దిశల్లో ఆయన చూపిన మార్గం నేటి భారతనిర్మాణానికి పునాది. ఆయన గళం వినిపిస్తేనే "ఊరు–వాడ ఎప్పుడు అభివృద్ధి అవుతాయి?" అన్న ప్రశ్నకు సమాధానం లభిస్తుంది.

# మద్యానికి దూరంగా భారత సంపన్నులు!



భారత్‌లోని సంపన్నులకు సంబంధించి ఆసక్తికర విషయం వెల్లడైంది. దేశంలోని ధనికుల్లో మూడింట ఒకవంతు మంది మద్యానికి దూరంగా ఉన్నారని తెలిసింది. దేశంలో సంపన్నులకు సంబంధించి మెర్సిడెస్ బెంజ్ హురున్ ఇండియా లగ్జరీ కన్జ్యూమర్ సర్వే 2025 ఈ వివరాలు వెల్లడించింది.సర్వేలో పాల్గొన్న 150 మంది వ్యక్తిగత నికర సంపద విలువ రూ. 8.5 కోట్లుగా ఉంది.

వీరిలో 34శాతం మంది మద్యం అస్సలే సేవించమని చెప్పారు. వీరిలో 32శాతం మంది మద్యం తాగుతున్నట్లు చెప్పగా.. 'విస్కీ'కి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మరో 11శాతం రెడ్ వైన్, 9శాతం మంది షాంపైన్ తాగేందుకు ఇష్టపడుతున్నట్లు తేలింది. నగదు, కార్డులతో పోలిస్తే సంపన్నులు కూడా యూపీఐ చెల్లింపు విధానమే తమకు ఇష్టమని చెప్పినట్లు తాజా సర్వే వెల్లడించింది. సర్వేలో స్పందించిన వారిలో 35శాతం మంది యూపీఐ విధానానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది. నగదు 18శాతం, ఆర్టీజీఎస్/ఎన్ఈఎఫ్‌టీ చెల్లింపులకు 16శాతం మంది జై కొడుతున్నట్లు పేర్కొంది. 8.71లక్షల కుటుంబాల నికర సంపద విలువ రూ. 8.5కోట్లుగా ఉందని తాజా సర్వే వెల్లడించింది. ముంబయి 'మిలియనీర్ క్యాపిటల్'గా నిలిచిందని, 1.42లక్షల సంపన్న కుటుంబాలు ఉన్నాయని తెలిపింది. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ (68,200), బెంగళూరు (31,600) కుటుంబాలు ఉన్నాయని పేర్కొంది. రాష్ట్రాల విషయానికొస్తే మిలియనీర్ల కుటుంబాల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉందని తెలిపింది.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్: 10 నిమిషాల్లోనే డెలివరీ




25ను భారతదేశంలోనే వేగవంతమైన షాపింగ్ ఫెస్టివల్‌గా మార్చుతోంది. దీని ముఖ్య ఆకర్షణగా "ఫ్లిప్‌కార్ట్ మినిట్స్" పరిచయం అవుతోంది. కేవలం 10 నిమిషాల్లో డోర్‌డెలివరీ అందించనుంది. దేశవ్యాప్తంగా 19 నగరాలు, 3,000 పిన్‌కోడ్ల పరిధిలో ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ సేవలు అందుబాటులో ఉంటాయి. మొబైళ్లు, ఎలక్ట్రానిక్స్, కిరాణా, పండ్లు, కూరగాయలు, బ్యూటీ, పర్సనల్ కేర్ వంటి విభాగాల్లో ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఫ్లిప్‌కార్ట్ ప్లస్, బ్లాక్ మెంబర్లకు ముందస్తు యాక్సెస్, ప్రత్యేక రివార్డులు లభిస్తాయి. తాజా కాయగూరలు రూ. 9 నుంచి ప్రారంభమవుతాయి. దేశీ బ్రాండ్లతో పాటు అంతర్జాతీయ బ్రాండ్ల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. స్వీట్స్, హాంపర్స్, లిప్‌స్టిక్స్ రూ. 49 నుంచి, డియోడరెంట్లు, పెర్ఫ్యూమ్‌లపై 80% వరకు తగ్గింపులు ఉండబోతున్నాయి. గౌర్మెట్ బ్రాండ్లపై 50% వరకు డిస్కౌంట్లు లభిస్తాయి. "ఈ సంవత్సరం మేము వేగం, విలువ, విశ్వసనీయతతో బిగ్ బిలియన్ డేస్‌ను మరింత వినూత్నంగా మార్చుతున్నాం. మెట్రో నగరాలతో పాటు చిన్న పట్టణాల్లోనూ వినియోగదారులకు వేగంగా సేవలు అందించడమే మా లక్ష్యం" అని ఫ్లిప్‌కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హేమంత్ బద్రీ అన్నారు.

## భెల్‌కు 586 కోట్ల జీఎస్టీ నోటీసు

న్యూఢిల్లీ, : విద్యుత్ పరికరాల ఉత్పత్తిలో అగ్రగామి ప్రభుత్వరంగ సంస్థయైన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(భెల్)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జీఎస్టీ మార్గదర్శకాలకు లోబడి తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ రూ. 586.43 కోట్ల షోకాజ్ నోటీసును జారీ చేసింది. 2021–22 నుంచి 2023–24 వరకు మూడేండ్లపాటు వార్షిక జీఎస్టీ రిటర్న్లు, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌కు సంబంధించి సీజీఎస్టీ, టీజీఎస్టీ చట్టం–2017 ప్రకారం అసిస్టెంట్ కమిషనర్ ఈ నెల 18న నోటీసును పంపించారు. మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన జీఎస్టీ వార్షిక రాబడి, ఆర్థిక నివేదికల ఆధారంగా నోటీసులు ఇచ్చినట్టు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం అందించింది. దీంట్లో 2021–22లో రూ. 184.55 కోట్లు, 2022–23లో రూ. 207.26 కోట్లు, 2023–24లో రూ. 194.62 కోట్ల నోటీసును జారీ చేశారు.




# ఆన్‌లైన్ ఫుడ్.. ఊహించని షాక్




ఆన్‌లైన్ ఫుడ్ లవర్స్‌కు ఊహించని షాక్ ఇది. జొమాటో, స్విగ్గీ యూజర్లపై అదనపు భారం పడనుంది. ఫుడ్ డెలివరీ చార్జీలు అమాంతం పెరగనున్నాయి. ఈ నెల 22వ తేదీ నుంచి అమలులోకి రానున్న జీఎస్టీ మార్పులతో ఫుడ్ డెలివరీలు మరింత భారం కానున్నాయి. జొమాటో, స్విగ్గీ వంటి యాప్‌లు డెలివరీ ఫీజులపై అదనంగా 18% జీఎస్టీ వర్తింపజేయాల్సి ఉంటుంది. ఫుడ్ ఆర్డర్లపై ప్రస్తుతం ఉన్న 5% జీఎస్టీ కంటే డెలివరీ చార్జీలే అధికం. స్థానిక డెలివరీ సేవలు సీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 9(5) కిందికి వస్తాయని జీఎస్టీ కౌన్సిల్ ధ్రువీకరించింది. పండగల వేళ ఇప్పటికే ఆయా కంపెనీలు ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచి వినియోగదారులపై మోయలేని భారం మోపగా, ఇప్పుడు జీఎస్టీ బాదుడు మొదలుకానుంది. జీఎస్టీ భారాన్ని వినియోగదారుల నుంచే వసూలు చేస్తారు. ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు రెండు రకాల జీఎస్టీ వర్తిస్తుంది. ఒకటి ఆర్డర్ చేసే ఆహారంపై ఉండగా, రెండోది డెలివరీ చార్జీలపై అమలులోకి రానుంది. ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్‌పై ఉన్న 5 శాతం జీఎస్టీ జనవరి 2022 నుంచి అమలులోకి వచ్చింది. అయితే ఇప్పుడు ఫుడ్ ఆర్డర్‌పై ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ, డెలివరీ ఫీజుపై 18 శాతం జీఎస్టీ వసూలు చేయనున్నారు. స్విగ్గీ, జొమాటో వంటి కంపెనీలు ఒకప్పుడు డెలివరీ చార్జీలే వసూలు చేసేవి. కొన్నాళ్లకు ప్లాట్ ఫామ్ ఫీజు విధానాన్ని తెచ్చాయి. మొదట రూ. 2 చొప్పున ప్రారంభించి ఇప్పుడు రూ. 15 వరకు పెంచాయి. స్విగ్గీలో ఇప్పుడు డెలివరీ చార్జీలు రూ. 15 కాగా, జొమాటోలో రూ. 12.50గా ఉంది. మ్యాజిక్ పిన్‌లో రూ. 10గా ఉంది. డెలివరీ చార్జీలపై ఇక కొత్తగా విధించే 18 శాతం జీఎస్టీతో జొమాటో వినియోగదారులపై అదనంగా ఒక్కో ఆర్డర్‌కు రూ. 2 చెల్లించాల్సి వస్తుంది. స్విగ్గీలో రూ. 2.60 చొప్పున భారం పడనుంది. అదనంగా రూ. 5 పైన చెల్లించాల్సి రావచ్చని తెలుస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ విషయంపై మంగళవారం కీలక ప్రకటన చేసింది. డెలివరీ సర్వీసుల జీఎస్టీ విధింపు అంశంపై క్లారిటీ ఇచ్చింది. లోకల్ డెలివరీలపై జీఎస్టీ 18 శాతంగా ఉంటుందని తెలిపింది. రిజిస్టర్డ్ పర్సన్ నేరుగా లోకల్ డెలివరీ చేస్తే సదరు వ్యక్తి 18 శాతం జీఎస్టీ కట్టాల్సి ఉంటుందని పేర్కొంది. ఇక లోకల్ డెలివరీలను మరో వ్యక్తి (రిజిస్టర్ కాని వ్యక్తి) సరఫరా చేస్తే జీఎస్టీ 18 శాతం ఈసీఓ చెల్లించాల్సి ఉంటుంది. ఈసీఓ తరపున రిజిస్టర్డ్ పర్సన్ సరఫరా చేస్తే జీఎస్టీని లోకల్ డెలివరీ సర్వీసెస్ చెల్లించాల్సి ఉంటుంది.

# పండుగ డిస్కౌంట్లు బంద్..
# వాహన అమ్మకాలపై ఈసారి నో ఆఫర్లు



న్యూఢిల్లీ, : ఈ పండక్కి కారో, బైకో కొనాలనుకున్నారా? ఏటా ఈ సీజన్‌లో ఆటో సంస్థలిచ్చే ఆఫర్లకుతోడు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపు కూడా కలిసొస్తుందని ఈ నెల 22 తర్వాత కొందాంలే అనుకొని ఆగిపోయారా? అయితే మీ ఆశలు అడియాసలే కావచ్చు. అవును.. ప్రతీ సంవత్సరం దసరా, దీపావళి సందర్భంగా ఆటో ఇండస్ట్రీలో కనిపించే ఆఫర్ల సందడి ఈసారి ఉండకపోవచ్చు. జీఎస్టీ కోతల నేపథ్యంలో డిస్కౌంట్లకు దూరంగా ఉండాలని అటు వాహన తయారీ సంస్థలు, ఇటు డీలర్లు యోచిస్తున్నట్టు చెప్తున్నారు మరి. దీంతో ఈ ఏడాది పండుగ పూట రాయితీలకు అవకాశాల్లేవనే అంచనాలే గట్టిగానే వినిపిస్తున్నాయిప్పుడు. ఫలితంగా గతంతో పోల్చితే ఇప్పుడు కొత్తగా ఒనగూరే లాభం ఏమీ ఉండకపోవచ్చన్న అభిప్రాయాలే అందరి నోటా వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇటీవలి జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను స్లాబులను 4 నుంచి 2కు తగ్గించిన విషయం తెలిసిందే. 12, 28 శాతం స్లాబులను ఎత్తేశారు. దీంతో వాటిలోని ఆయా ఉత్పత్తులు 5, 18 శాతం స్లాబుల్లోకి వచ్చేస్తున్నాయి. ఈ క్రమంలోనే వాహనాలపై 28 శాతం నుంచి 18 శాతానికి జీఎస్టీ తగ్గుతున్నది. ఈ నెల 22 నుంచి కొత్త రేట్లు అమల్లోకి వస్తాయి. 4 మీటర్లకుపైగా ఉన్న ఎస్‌యూవీలపైనా జీఎస్టీ 40 శాతానికి (సెస్సు లేకుండా) తగ్గుతున్నది. ఇప్పుడు 43–50 శాతం పడుతున్నది. ట్రాక్టర్ విడిభాగాలపై జీఎస్టీ 12–18 శాతం నుంచి 5 శాతానికి దిగొస్తున్నది. కార్లు, ద్విచక్ర వాహన తయారీదారులు ఈ పండుగ సీజన్‌లో గతంలో మాదిరి డిస్కౌంట్లు, ఆఫర్లను తీసుకువచ్చే వీల్లేదని, ఒకవేళ తెచ్చినా నామమాత్రంగానే అవి ఉంటాయని దేశీయ బహుళ ఆర్థిక సేవల దిగ్గజం మోతీలాల్ ఓస్వాల్ సంస్థ అంటున్నది. మార్కెట్‌లో డిమాండ్ పెద్ద ఎత్తున కనిపిస్తున్నదని చెప్తున్నది. ఈ క్రమంలోనే ఆటో ఇండస్ట్రీ సేల్స్‌పై తమ గత అంచనాలను సంస్థ సవరించింది కూడా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) టూవీలర్ అమ్మకాలు 4 శాతం పెరుగుతాయని, వచ్చే ఆర్థిక సంవత్సరం (2026–27) 7.5 శాతం వృద్ధి ఉండొచ్చంటున్నది. మునుపు ఈ అంచనాలు వరుసగా 1 శాతం, 5.7 శాతంగానే ఉండటం గమనార్హం. అలాగే ప్యాసింజర్ కార్ సేల్స్ కూడా 3 శాతం, 8 శాతానికి పెరగొచ్చంటున్నది. గతంలో ఈ అంచనాలు 2 శాతం, 4 శాతంగానే ఉన్నాయి. ఇక వాణిజ్య వాహనాలు ఈసారికి 5 శాతం, వచ్చేసారికి 7 శాతం చొప్పున అమ్మకాలను పెంచుకోవచ్చు. ట్రాక్టర్ విక్రయాలు సైతం 10 శాతం, 6 శాతంగా ఉండొచ్చని మోతీలాల్ ఓస్వాల్ అంచనా వేస్తున్నది. మొత్తానికి జీఎస్టీ తగ్గింపు కంపెనీలకే లాభిస్తున్నదిగానీ, కస్టమర్లకు కాదు అన్న వాదనలున్నాయి. సుజుకీ మోటర్‌సైకిల్ ఇండియా శుక్రవారం తమ అన్ని మాడల్స్‌పై ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. జీఎస్టీ ప్రయోజనాన్ని అందించడంలో భాగంగా గరిష్ఠంగా రూ. 18,024 దాకా రేట్లను కోత పెడుతున్నట్టు చెప్పింది. ఈ నెల 22 (సోమవారం) నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయని కంపెనీ ఉపాధ్యక్షుడు దీపక్ ముత్రేజా తెలిపారు. అమ్మకాలను పెంచుకోవడానికి భారతీయ మార్కెట్‌లో పండుగ సీజన్‌ను మించిన సమయం లేదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

## వడ్డీరేట్లను తగ్గించిన బ్యాంకులు.. ఎంసీఎల్ఆర్‌కు పావు శాతం కోత



న్యూఢిల్లీ, : వడ్డీరేట్లను మూడు బ్యాంకులు తగ్గించాయి. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్–బేస్డ్ లెండింగ్ రేట్ల(ఎంసీఎల్ఆర్)ని పావు శాతం తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ఈఎంఐల భారం నుంచి కాస్త ఉపశమనం పొందనున్నారు. వడ్డీరేట్లను తగ్గించిన బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ)లు ఉన్నాయి. ఆరు నెలలు, ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్లు కోత పెట్టినట్టు హెచ్‌డీఎఫ్‌సీ ప్రకటించింది. దీంతో రుణాలపై వడ్డీరేటు 8.65 శాతానికి దిగిరాగా, రెండేండ్ల రుణాలపై వడ్డీరేటు 8.70 శాతం యథాతథంగా కొనసాగుతున్నది. అలాగే పీఎన్‌బీ తన వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్ల నుంచి 15 బేసిస్ పాయింట్ల వరకు కోత పెట్టింది. దీంతో ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.80 శాతానికి దిగొచ్చింది. వీటితోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐవీబీ, బీవోఐలు కూడా వడ్డీరేట్లను 15 బేసిస్ పాయింట్లు తగ్గించాయి.

## పసిడి మరింత చౌక.. రూ.600 తగ్గిన పది గ్రాముల ధర

న్యూఢిల్లీ, : బంగారం కొండ దిగొస్తున్నది. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టిన అతి విలువైన లోహాల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో డిమాండ్ భారీగా పడిపోవడంతోపాటు అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించడంతోపాటు ఈ ఏడాది మరో రెండుసార్లు రేట్లను తగ్గించే అవకాశాలున్నట్టు ఇచ్చిన సంకేతాలు మదుపరులకు రుచించలేదు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో బంగారం ధరలు తగ్గాయి.ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ. 600 దిగి రూ. 1,13,200కి తగ్గింది. అంతకుముందు ఇది రూ. 1,13,800గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ. 500 తగ్గి రూ. 1,12,800కి చేరుకున్నది. బంగారంతోపాటు వెండి రూ. 300 తగ్గి రూ. 1,31,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,668.33 డాలర్లకు చేరుకోగా, వెండి 41.90 డాలర్ల వద్ద ఉన్నది.



# సినిమా..

## యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!




షరతుల చిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకాశాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభా మకు.'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.

రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.' అంటూ పేర్కొన్నది.

దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైం ది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.


## రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది...!

జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా కూడా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో కూడా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వా టిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు కూడాతెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసు కుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు కూడా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హాలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నా ను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొం టున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను. నేను నా శక్తిని పునరుద్ధరించుకోవాలి. నన్ను నేను మెరుగుపరుచు కోవాలి. నాకు ఏది కావాలి.. ఎలాంటివి కావాలని నా ఆత్మా పరిశీలన చేసుకోవద్దని సమయం పడుతుంది. అందరూ నేను బలంగా ఉ న్నానని అనుకుంటారు. కానీ, నేను కూడా చాలా కృంగిపోయాను. వాటన్నింటిని సరిదిద్దుకోవాలి. నేను ఉన్నా లేకున్నా మీ ప్రేమ నాపై ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తు న్నాను' అంటూ రాసుకొచ్చింది. అం తేకాకుండా ఏదీశాశ్వతం కాదు. ఈ కాలం గడిచిపోతుంది' అంటూ చెప్పుకొచ్చింది. రష్మీ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటి.. ? నిజంగానే డీటాక్స్ కోసం ఈ నిర్ణయం తీసుకుందా.. ? లేక వేరే ఏదైనా కారణమా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ పోస్ట్ చూసిన అభిమానులు ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకున్నావ్ రష్మీ.. అన్ని సెట్ అవుతాయి. జాగ్ర త్తగా ఉండు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొందరేమో జబర్దస్త్ నుంచి రష్మీ బయటకు వచ్చేసిందని, కొత్త ప్రాజెక్ట్ ఓకే చేయ డంతో దానికోసం ప్రిపేర్ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఏది నిజమో అనేది తెలియాల్సి ఉంది.



## తమన్నా మరీ ఇంత బోల్డ్ గానా

బాలీవుడ్ లో స్పెషల్ సాంగ్స్ ట్రెండ్ మారింది. ఒకప్పుడు హిందీలో స్పెషల్ అంటే సన్ని లియోన్ అనేవారు. ఇప్పుడు మాత్రం సినిమాలో స్పెషల్ అంటే మిల్క్ బ్యూటీ తమన్నాను అప్రోచ్ అవుతున్నారు మేకర్స్. రెండేళ్లుగా బాలీవుడ్ ఒకటే కాదు సౌత్ లోనూ స్పెషల్ సాంగ్ అంటే మిల్క్ బ్యూటీకే ఓటేస్తున్నారు. తమన్నా ఆడిపాడిన పాటలకు సైతం ఆ రేంజ్ లోనే రెస్పాన్స్ వస్తోంది. అయితే తాజాగా ఆమె బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ కోసం గఫూర్ అనే ప్రమోషనల్ సాంగ్ లో ఆడిపాడింది. ఈ పాటకు కూడా మంచి రీచ్ వస్తోంది. ఇందులో తమన్నా లుక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన లుక్స్ తో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ పాట ట్రెండింగ్ లోనూ ఉంది. అయితే స్పెషల్ సాంగ్ అంటేనే ట్రెండీ ఔట్ ఫిట్, హాట్ లుక్స్ అన్న విషయం తెలిసిందే. కానీ ఈ పాటకు తమన్నా ఔట్ ఫిట్ ప్రస్తుతం కాంట్రవర్సీకి దారి తీస్తోంది. ఇందులో ఆమె డ్రెస్సింగ్ కాస్త హద్దు దాటినట్లు ఉందని ఫ్యాన్స్ అంటున్నారు. ఆమె నుంచి మరీ ఇలాంటి డ్రెస్సింగ్ సెన్స్ ఊహించలేదని, దీంతో సర్ ప్రైజ్ ఇచ్చారని, ఇది చూసి ఆశ్చర్యపోయినట్లు కామెంట్ చేస్తున్నారు. మరికొందరు ఇలాంటి ఔట్ ఫిట్ ధరించేందుకు డేరింగ్ చేసినందుకు మెచ్చుకుంటున్నారు. జెన్ జీ ట్రెండ్‌లను ప్రయత్నిస్తురని అంటున్నారు. ఈ పాటలో ఆమె కాన్ఫిడెంట్, డ్యాన్స్ స్టెప్పులు అందరి దృష్టిని ఆకర్షించాయి. అయితే ఇది ఈ రోజుల్లో సినిమాల్లో బోల్డ్ ఫ్యాషన్ ఎలా కీలక పోషిస్తుం దనే దాని గురించి చర్చలకు దారితీసింది. దీంతో ఇలాంటి బోల్డ్ పాట సినిమాలో అవసరం ఉండి ఆమె చేసిందా... లేదా ఇండస్ట్రీలో తన మనుగడ నిలదొక్కుకునేందుకు చేసిన ప్రయత్నమా అని ఆశ్చర్యపోతున్నారు. అయితే ఆందరు క్రిటిసైజ్ చేయడం లేదు. కొందరు ప్రశంసలు కురిపి స్తున్నారు కూడా. ఆమె నేచురల్ బ్యూటీనెస్, డేరింగ్ నెస్, కాన్ఫిడెన్స్, యూనిక్ స్టైల్ పట్ల తమన్నాను మెచ్చుకుంటున్నారు. హీరోయిన్లు తమ స్కిల్స్ చూపి ంచేందుకు ఎంత దూరం వెళ్లగలరో ఈ పాట చూపిం చింది. ఈ సింపుల్ ప్రమోషనల్ సాంగ్ ప్రస్తుతం సినిమా ట్రెండ్స్ ను మార్చేసింది. దీంతోపాటు గతంలో తమన్నా జైలర్ లో కావాలయ్య , హిందీ సినిమా స్త్రీ 2లో ఆజ్ కి రాత్, అచావ్ అనే పాటల్లో ఆడిపాడింది. ఈ పాటల్లన్నీ యూట్యూబ్ లో సూపర్ హిట్ అయ్యాయి.



## రాంచరణ్ నయా ప్లాన్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుం డగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహ మాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేం టంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయ బోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది.

రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థి యేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడు దలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాల నుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబో తున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

## కొత్తగా తల్లి అయిన వారికి తక్కువ పని గంటలుండాలి : విద్యాబాలన్



సినీ పరిశ్రమలో పని గంటలపై జరుగుతున్న చర్చ ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి విద్యాబాలన్ ఈ అంశంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా.. ఇటీవల నటి దీపికా పదుకొనే, దర్శకుడు సందీప్ రెడ్డి వంగాల మధ్య 'స్పిరిట్' సి నిమా విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో, విద్యాబాలన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాబాలన్ మాట్లాడుతూ.. పరిశ్రమలో కొత్తగా తల్లి అయిన హీరోయిన్‌లకు లేదా ఇతర రంగాలలో చేసే ఆడవారికి సౌకర్యవంతమైన, తక్కువ పని గంటలు ఉండాల్సిన అవసరం ఎంతో ఉ ంది.దీనివలన తల్లి బిడ్డతో గడపడంతో పాటు తనను తాను మేనేజ్ చేసు కుంటుందని విద్యా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల పరిశ్రమలో తక్కువ పనిగంటలు.అనుకూలమైన వర్కింగ్ అవర్స్ కావాలని కోరుతున్నారు. ఇది కూడా సరైనదే అని అనుకుంటున్నాను. అయితే ఎవిషయంలో నేను చేసే సినిమాలకు, ఎనిమిది గంటలు మాత్రమే షూట్ చేయలేము.

## పవన్ సినిమాలో రాశీ ఖన్నా..



టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథా నాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో కనిపించబో తుంది రాశీ. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ పంచుకుంది. మరో వైపు ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమా చారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవే గంగా జరుగుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నా యి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేనివై. రవి శంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215